Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక
సంపుటి:4 సంచిక:97
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

బుధవారం 27, సెప్టెంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## సింగరేణి యాజమాన్యం కీలక నిర్ణయం



3లో..

## హుస్నాబాద్ కాంగ్రెస్ 'కల్''నాయక్ కౌన్ హే?

- గడపగడపకు కాంగ్రెస్.. ఇంటింటికి ప్రవీణ్ అన్న పేరుతో క్యాడర్‌లో జోష్..
- 'పొన్నం' ఎంట్రీతో కలకలం... రెండుగా చీలిన పార్టీ
- హుస్నాబాద్ హస్తంలో అల్లకల్లోలం
- ప్రభాకర్ బలమైన లీడరే కానీ.....
- కరీంనగర్‌లో ఎందుకు గెలువడం లేదంటున్న మరో వర్గం

( ప్రజామంటలు ప్రతినిధి కాశిరెడ్డి ఆదిరెడ్డి)



భీమదేవరపల్లి సెప్టెంబర్ 26: హుస్నాబాద్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలు మొదలయ్యాయి. ఇటీవల హుస్నాబాద్ లో నిర్వహించిన పథకాల గ్యారంటీ ర్యాలీలో ఇరు వర్గాల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. దీంతో కాంగ్రెస్ లో వర్గ విభేదాలు రెండు వర్గాల మధ్య ఘర్షణలకు దారి తీశాయి. పార్టీ కార్యక్రమంలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అనుచరులు గొడవ పడ్డారు. దీంతో ఇప్పటివరకు గెలిచే సీట్ కాస్త పోతుందని కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### పొన్నం ఎంట్రీతో మారిన సీన్...

హుస్నాబాద్ టికెట్ తనదే అన్న ధీమాతో కొన్ని నెలలుగా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి గడప వివరాలు 2లో..

## ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా గవర్నర్ తమిళిసై తీరు



- ప్రభుత్వం పంపిన జాబితాను ఆమోదించడం సంప్రదాయం
- రాష్ట్రంలో రాజ్యాంగం నడుస్తుందా..? : ఎంఎల్‌సి కవిత

హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-26) : ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా గవర్నర్ తమిళిసై వ్యవహరించారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రభుత్వం పంపిన జాబితాను గవర్నర్ ఆమోదించడం సంప్రదాయమని, దానికి విరుద్ధంగా అనేక కారణాలు చెప్పి సర్కారు పంపిన పేర్లను తిరస్కరించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రాల్లో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా బీజేపీ రాజ్యాంగం నడుస్తున్నదా అని ప్రశ్నించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు మిగతా 3లో..

## మైనంపల్లి కాంగ్రెస్ కండువా కప్పుకోకముందే ఆ పార్టీలో కిరికిరి



2లో..

## రాజ్‌భవన్, ప్రగతిభవన్‌ల మధ్య పెరిగిన అంతరం

- సయోధ్య అంతా మిధ్యే అని తేల్చిన నిర్ణయాలు



హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-26) : రాష్ట్ర ప్రభుత్వం పంపిన ఇద్దరు నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీల ప్రతిపాదనను గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తిరస్కరించడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చింది. రాజ్‌భవన్, ప్రగతి భవన్ మధ్య వ్యవహారం చల్లారలేదని తేలింది. రాజ్‌భవన్, ప్రగతిభవన్‌ల మధ్య అంతరం ఇంకా కొనసాగుతూనే ఉంది. పలు బిల్లుల పెండింగుతో పాటు తాజాగా నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీల నియామక ప్రతిపాదనను తిరస్కరించడం.. రెండిటి మధ్య మళ్లీ వివాదానికి కారణమవుతోంది. ఇటీవల ఆమె సచివాలయానికి రావడంతో అంతా సద్దుమణిగిందని అనుకున్నారు. కానీ దేనికదే అన్నరీతిలో వ్యవహారం మిగతా 3లో..

## ఖలిస్థానీ ఉగ్రవాది అర్ష్‌దీప్‌కు ఐఎస్ఐతో సంబంధాలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్ 26 : ఖలిస్థానీ అంశం, ఉగ్రవాది నిజ్జర్ హత్య విషయంలో భారత్, కెనడా మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ తాజాగా ఓ కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం కెనడాలో ఉంటున్న ఖలిస్థానీ ఉగ్రవాది అర్ష్‌దీప్ దల్లాకు ఉగ్ర సంస్థ లష్కరే తాయిబా, పాకిస్థాన్ ఐఎస్ఐతో సంబంధాలు ఉన్నాయని ఎన్ఐఏ, ఢిల్లీ పోలీసులు గుర్తించారు. పంజాబ్‌లో పలువురు హిందూ నేతలను లక్ష్యంగా

## ప్రచారాస్త్రాలపై కాంగ్రెస్ దృష్టి

- ప్రధాన అవినీతి పనులపై ఫోకస్
- గెలుపే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు
- అభ్యర్థుల ఎంపిక విషయంలో పకడ్బందీగా వ్యవహరిస్తున్న అధిష్ఠానం
- ఎక్కడ అవినీతి జరిగిందన్నది ఆరా తీస్తున్న కాంగ్రెస్ నేతలు
- కర్నాటక తరహాలో ఇక్కడా గెలుస్తామని ప్రచారం



హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-26) : రానున్న ఎన్నికల్లో గెలవకుంటే తెలంగాణలో ఇక కాంగ్రెస్ చరిత్ర ముగిసినట్లే. ఇప్పటికే గెలిచిన ఎమమెల్యేలు అనేకులు అధికార బిఆర్ఎస్‌లో చేరి వెన్నుపోటు పొడిచారు. ఇప్పుడు తప్పకుండా గెలుస్తామన్న ధీమాలో పార్టీ అగ్రనేత రాహుల్ కూడా భరోసాగా ఉన్నారు. కర్నాటక తరహాలో ఇక్కడా గెలుస్తామని ప్రచారం చేసుకుంటున్నారు. సోనియా ప్రకటించిన ప్రధాన హామీలను బహుళంగా ప్రచారం చేసే పనిలో పడ్డారు. అయితే పార్టీలో అంతర్గత కుమ్ములాటలు. బిసిల గొడవ మిగతా 3లో..

## తెలంగాణలో కాంగ్రెస్ నాయకుల తీరుపై రాహుల్ ఆందోళన



హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-26): మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో తమ పార్టీ కచ్చితంగా గెలుస్తుందంటూ ఆత్మవిశ్వాసం వ్యక్తం చేసిన రాహుల్‌గాంధీ.. తెలంగాణ విషయంలో మాత్రం అదేస్థాయి ధీమా వ్యక్తం చేయలేకపోయారు. తెలంగాణలో తమ పార్టీ గెలవొచ్చు అంటూ అభద్రత భావాన్ని వ్యక్తంచేశారు. దీంతో తెలంగాణలో తమ పార్టీ ఓటమి ఖాయమని రాహుల్‌గాంధీ పరోక్షంగా ఒప్పుకున్నారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ మిగతా 3లో..

## కవితకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

### ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో విచారణ

### విచారణ నవంబర్ 20 వరకు వాయిదా..

### ఈడీ సమన్లు జారీచేయొద్దని ఆదేశం



న్యూఢిల్లీ,సెప్టెంబర్26 : ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో ఈడీ విచారణ ఎదుర్కొంటున్న కవితకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. కవిత దాఖలు చేసుకున్న పిటిషన్‌పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా తదుపరి విచారణను నవంబర్ 20వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకూ ఈడీ సమన్లు కూడా జారీ చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. దీంతో ఈడీ విచారణ ఎదుర్కొనే అంశంలో కవితకు ఊరట లభించినట్లయింది. గత విచారణ సందర్భంగా ఈడీ ముందు మహిళల హాజరు అంశంపై కౌంటర్ అఫిడవిట్ దాఖలకు 10 రోజుల సమయం కోరింది ఈడీ. దీంతో కవితకు 10 రోజులపాటూ నోటీసులను వాయిదా వేసింది ఈడీ. ఇప్పుడు మరోసారి నవంబర్ ఇరవయ్యో తేదీ వరకూ వాయిదా వేయడానికి అంగీకరించింది.గతంలో లిక్కర్ కేసులో ఈడీ నోటీసులు అందుకున్న కవిత.. ఈడీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. అయితే.. ఈడీ కార్యాలయంలో మహిళల విచారణ మిగతా 3లో..

## ఆర్మేనియా గ్యాస్ స్టేషన్‌లో పేలుడు

20 మంది మృతి, 300 మందికి గాయాలు

2లో..

## ప్రజానాడి




## మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు కేసీఆర్

### కేసీఆర్ బీసీలకు చేసే ఆర్థిక సాయం పథకాన్ని కాపీకొట్టిన మోడీ

### ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు



సిద్దిపేట,సెప్టెంబర్26 : బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మాటలు చెప్పేవాళ్లయితే.. చేతల్లో చూపేది, మాట తప్పని, మడమ తిప్పని నాయకుడు కేసీఆర్ అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రమైన సిద్ధిపేటలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి హరీశ్ రావు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, జడ్పీ చైర్మన్ రోజాశర్మతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బీసీలకు చేసే ఆర్థిక సాయం పథకాన్ని మోదీ కాపీ కొట్టారని విమర్శించారు. 50 ఏళ్ల నుంచి చేయని అభివృద్ధి, ఇప్పుడు చేస్తామని బాండ్ పేపర్లు రాసిస్తున్నారని, కేసీఆర్ అంటేనే గ్యారంటీ, వారంటీ అని మంత్రి పేర్కొన్నారు. మిగతా 3లో..

## చంద్రబాబు అరెస్ట్‌తో తెలంగాణకు ఏం సంబంధం

- ఇక్కడ శాంతిభద్రతల సమస్య వస్తే ఊరుకునేది లేదు
- ఎపిలో రెండు రాజకీయ పార్టీల వ్యవహారంతో మాకు ముడిపెట్టవద్దు
- వాళ్లువాళ్లూ తేల్చుకోవాలి తప్ప తెలంగాణపై పడరాదు
- మా పార్టీ వాళ్ల సానుభూతితో బిఆర్ఎస్‌కు సంబంధం లేదు
- స్పష్టం చేసిన మంత్రి కెటిఆర్



హైదరాబాద్,సెప్టెంబర్26: చంద్రబాబు అరెస్ట్‌కు తెలంగాణ రాజకీయాలకు ఏం సంబంధం అని మంత్రి కెటిఆర్ ప్రశ్నించారు. చంద్రబాబు అరెస్ట్ అయింది ఆంధ్రప్రదేశ్‌లో అని... ధర్నాలు చేయాల్సింది అక్కడ.. కానీ హైదరాబాద్‌లో రాజకీయ ర్యాలీలు తీస్తున్నారరని,టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్‌పై మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెండు రాజకీయ పార్టీల మధ్య ఘర్షణ జరుగుతోంది. ఏపీ రాజకీయాలలో మేము తల దూర్చ దలుచుకోలేదని అంటూ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. పక్కింట్లో పంచాయతీని ఇక్కడ తీర్చుకుంటారా అని అడిగారు. శాంతి భద్రతల సమస్య తలెత్తితే ఇక్కడ ప్రభుత్వానికి బాధ్యత ఉంటుంది కదా అని అన్నారు. వాళ్ల ఘర్షణకు హైదరాబాద్ వేదిక కావాలా అని ప్రశ్నించారు. రాజమండ్రి, అమరావతి, కర్నూలులో చేయకుండా ఇక్కడ రాద్ధాంతం ఎందుకు అని మంత్రి ప్రశ్నించారు.ఇది అచ్చంగా రెండు రాజకీయ పార్టీల తగాదా. ఆ రెండు పార్టీలకు ఇక్కడ ఉనికి లేదు.. ఇక్కడ ఎందుకు పంచాయితీ. చంద్రబాబు న్యాయ మిగతా 3లో..

# మైనంపల్లి కాంగ్రెస్ కండువా కప్పుకోకముందే ఆ పార్టీలో కిరికిరి

హైదరాబాద్-ప్రజామంటలు(సెప్టెంబర్-26) : మైనంపల్లి హన్మంతరావు కాంగ్రెస్ కండువా కప్పుకోకముందే ఆ పార్టీలో కిరికిరి మొదలైంది. ఆయన కోసం ఎన్నో ఏండ్లుగా పార్టీని నమ్ముకున్న బీసీ నేతను బలి చేస్తారా? అని ఆ వర్గం అధిష్ఠానంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నది. మల్కాజిగిరి టికెట్ తనదేనని మైనంపల్లి ప్రకటించుకోగా, ఎట్టి పరిస్థితుల్లో పోటీలో తానే ఉంటానని మేడ్చల్-మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ చెప్పడం, దానికి పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ మద్దతు పలకడంతో పార్టీలో కాకరేగింది. నందికంటి శ్రీధర్ 2014 ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి, ఓటమి పాలయ్యారు. 2018లో పొత్తులో భాగంగా తెలంగాణ జన సమితికి కేటాయించడంతో టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో మల్కాజిగిరి టికెట్ తనకే వస్తుందని మైనంపల్లితోపాటు ఆయన అనుచరులు బహిరంగంగా ప్రకటించడంతో ఒక్కసారిగా లొల్లి మొదలైంది. దూలపల్లిలో మైనంపల్లి నివాసానికి కాంగ్రెస్ సీనియర్ నేతలు వచ్చి ఆయనను పార్టీలోకి ఆహ్వానిస్తున్న సమయంలోనే మధుయాష్కీతోపాటు, నందికంటి శ్రీధర్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు అల్టిమేటం జారీచేశారు. సీఎల్పీ నేత భట్టి, మధుయాష్కీ ముందుగా నందికంటి శ్రీధర్ ఇంటి కి వెళ్లి, ఆ తర్వాతనే మైనంపల్లి ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మీడియాతో మాట్లాడుతూ మైనంపల్లి కాంగ్రెస్‌లోకి రావడాన్ని ఆహ్వానిస్తూనే, ఆయన కోసం పార్టీని నమ్ముకున్న బీసీ నేతను బలి చేయలేమని చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో రూపొందించిన జాబితాలో రెండో పేరు గా మల్కాజిగిరి స్థానం నుంచి నందికంటి పేరు ఉన్నట్టు ప్రచారం జరిగింది. అయితే, మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఎపిసోడ్ పార్టీలో చిచ్చు పెట్టింది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ, అంజనీకుమార్‌యాదవ్ సోమవారం మైనంపల్లి నివాసానికి వెళ్లి పార్టీలో చేరాలని ఆహ్వానించారు. నందికంటి శ్రీధర్ కూడా ఘాటుగానే స్పందించారు. ఈసారి మల్కాజిగిరి టికెట్ తనకే వస్తుందని శ్రీధర్, ఆయన వర్గీయులు ధీమాగా ఉన్నారు. బీసీలకు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో రెండు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తున్న బీసీ నేతల్లో శ్రీధర్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. మైనంపల్లి తనకు, తన



కుమారుడికి టికెట్ ఖరారైనట్టుగా చేసుకుంటున్న ప్రచారం అవాస్తవమని చెప్పారు. బీసీ నేతలకు టికెట్లు ఇవ్వాలనే డిమాండ్ కొనసాగుతుండగా జాబితాలో రెండో పేరుగా ఉన్న తనకు టికెట్ ఎలా రాదని ప్రశ్నించారు. కచ్చితంగా మల్కాజిగిరి బరిలో ఉంటానని, టికెట్ రాకపోతే అప్పుడు తన కార్యాచరణ ప్రకటిస్తానని పరోక్షంగా అధిష్ఠానానికి అల్టిమేటం జారీ చేయడంతో మల్కాజిగిరి కాంగ్రెస్‌లో గందరగోళం నెలకొన్నది.

# ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్న సిఎం కెసిఆర్



హైదరాబాద్-ప్రజామంటలు
నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో చిట్యాల (చాకలి) ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికీ ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్ రావు అన్నారు. చిట్యాల ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతున్న సందర్భ ంగా వారి త్యాగాలను పోరాట స్ఫూర్తిని సీఎం కేసీఆర్ స్మరించుకున్నారు. నాటి కాలంలోనే, తన హక్కుల సాధన కోసం న్యాయ స్థానాల్లో చట్టపరమైన పోరాటం చేసిన ప్రజాస్వామికవాది, సబ్బండ వర్గాల ఆత్మగౌరవ ప్రతీక చిట్యాల ఐలమ్మ అని సీఎం కొనియాడారు. నాటి వారి స్ఫూర్తి తెలంగాణ సాధనలోనూ, అనం తర ప్రగతి ప్రస్థానంలోనూ ఇమిడి వున్నదని సీఎం కేసీఆర్ తెలిపారు. చిట్యాల ఐలమ్మ త్యాగా లకు గుర్తుగా ప్రభుత్వం వారి జయంతి, వర్థంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్న దని చెప్పారు. దేశంలో మరెక్కడాలేని విధంగా రజకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు, బీసీ, ఎంబీసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక పథకాలు సత్ఫలితాలనిస్తున్నాయని వెల్లడించారు. సబ్బండ కులాల జీవన ప్రమాణాలను రాష్ట్ర ప్రభుత్వం గుణాత్మకంగా అభివృద్ధి పరుస్తున్నదని, బీసీ, ఎంబీసీ మహిళల సంక్షేమం కోసం తమ కృషి కొనసాగుతూనే వుంటుందని సీఎం స్పష్టం చేశారు.

# మహిళల భద్రతకు ఆర్టీసీలో ప్రత్యేక చర్యలు



హైదరాబాద్-ప్రజామంటలు
సాంకేతికతను ఉపయోగించుకుని ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్న టీఎస్ ఆర్టీసీ పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ రాకపోకల సమాచారం తెలుసుకునేందుకు కొత్త సదుపాయాన్ని ప్రారంభించింది. బస్సును ట్రాక్ చేసేలా 'గమ్యం' యాప్‌తో అనుసంధానం చేయా లని రాష్ట్రంలో ఉన్న అన్ని డిపోలకు ఆదేశాలు ఇచ్చింది. ప్రస్తుతం ఆర్టీసీలో 8,571 బస్సులు అందుబాటులో ఉన్నాయి. అందులో రెండు నెలల క్రితం 4,170 బస్సులకు ట్రాకింగ్ సదుపాయం అందించింది. కానీ సంస్థ ఆశించిన స్పందన రాకపోవడంతో ఆదాయం పెరగలేదు. దీనికి కారణం మొత్తం బస్సుల్లో సగానికి పైగా సాధారణ బస్సులే. పల్లెవెలుగు బస్సులు 3,107, సిటీ ఆర్డినరీ 1,569.. మొత్తం 4,676 సాధారణ బస్సులున్నాయి. ఈ బస్సులకు పరికరాలు అమర్చే ప్రక్రియ ప్రారంభమైంది. గమ్యం యాప్‌లో మహిళల భద్రతకు సంబంధించి ఫీచర్లు ఉండడం శుభపరిణామం.

# పోరాట యోధులకు సముచిత గౌరవం

## లమ్మ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి : మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్,సెప్టెంబర్26 : స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ చొరవతో నాటి పోరాట యోధులకు సముచిత గౌరవం దక్కుతున్నదని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చిట్యాల (చాకలి) ఐలమ్మ 128 జయంతి వేడుకలను నిర్మల్‌లో ఘనంగా నిర్వహించారు. పీడిత ప్రజల కోసం ఎనలేని పోరాటం చేసిన మహిళ చాకలి ఐలమ్మ అని, ఆమె త్యాగం ఎంతో గొప్పదని పేర్కొన్నారు. అలాంటి వీరనారి చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని వెల్లడించారు. ఐలమ్మ జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో రజకుల కృషి ఎనలేనిదని, వారి వృత్తి గౌరవ ప్రదమైనదని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రజకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.పట్టణంలోని ఐలమ్మ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన ఐలమ్మ మహిళా చైతన్యానికి ప్రతీక అన్నారు. కోట్లాది రూపాయాలను ఖర్చు చేస్తుందని తెలిపారు. రజకులకు ధోబీఘాట్లే కాకుండా లాండ్రీ దుకాణాలు, నాయీబ్రాహ్మణులకు క్షౌర శాలలకు ఉచిత కరెంట్ అందజేస్తున్నామని వివరించారు.

# బీఆర్ఎస్ పార్టీలో వలసలు

## ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి



నిజామాబాద్,సెప్టెంబర్26 : రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్ పార్టీలో వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా డిచ్‌పల్లి మండలం గొల్లపల్లి, నిజామాబాద్ రూరల్ మండలం జలాల్పూర్ గ్రామాలకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ దార్శనిక పాలనతో ప్రతి పల్లెకూ అభివృద్ధి ఫలాలు, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నాని చెప్పారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీలు సుమలత, బాజిరెడ్డి జగన్మోహన్, కేసీఆర్ సేవాదళ్ కన్వీనర్ కొర్వా దేవేందర్, గొల్లపల్లి సర్పంచ్ లింగం యాదవ్, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రజాకార్లు, దొరల గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత ఐలమ్మ

## ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి



నల్లగొండ,సెప్టెంబర్26 : హక్కుల కోసం కొట్లాడే వారికి వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని నల్లగొండలోని సాగర్ రోడ్డులో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి కలెక్టర్ఆర్వీకర్ణన్, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, రజక సంఘాల చీఫ్ అడ్వై జర్ కొండూరు సత్యనారాయణ, వివిధ కుల సంఘాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజా కార్లు, దొరల గడీల పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరవనిత ఐలమ్మ అని ప్రశంసించారు. వెట్టిచాకిరికి వ్యతిరేకంగా నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపిన తెగువ మరువలేనిదన్నారు. ఆ మహనీయురాలి స్ఫూర్తితోనే తెలంగాణను సాధించుకన్నా మన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా తీర్చిదిద్దారని ప్రశంసించారు.స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

## ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్‌నగర్, సెప్టెంబర్26 : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కాలంలో వీరనారి చిట్యాల (చాకలి) ఐలమ్మ ప్రదర్శించిన ధైర్య సాహసాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీ గ్రీన్ బెల్ట్‌లో ఉన్న తెలంగాణ వైతాళికురాలు చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఆ మహనీయురాలి జయంతి వేడుకలకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రజాకార్లు, విస్నూర్ దేశ్‌ముఖ్ రాపాక రామ చంద్రారెడ్డి ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధురాలు ఐలమ్మ అన్నారు. ఆమె స్ఫూర్తితోనే సీఎం కేసీఆర్ పోరాడి సాధించుకున్న తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ కె.నరసింహ, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కట్టా రవి కిషన్ రెడ్డి, కౌన్సిలర్ గోవిందు, నాయకులు నవ కాంత్, చంద్రశేఖర్, రామకృష్ణ, నగేష్, మేదరి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెంకట్ రాములు పాల్గొన్నారు.

# హక్కుల కోసం నిలబడిన వీరనారి చాకలి ఐలమ్మ



## విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట,సెప్టెంబర్26 : తెలంగాణ సాయుధపోరాటంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిలబడిన వీరనారి చాకలి ఐలమ్మ అని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి తెలిపారు. వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా సూర్యాపేట కలెక్టరేట్లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఐలమ్మ సాహసమే తెలంగాణ సమాజానికి స్ఫూర్తి అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశంలో తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలబెట్టాయన్నారు. జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యలో ఐలమ్మ పోరాట స్ఫూర్తితో అధిగమించాలని సూచించారు. కేసీఆర్ హయాంలోనే తెలంగాణ పోరాటయోధులకు సముచిత గౌరవం లభించిందన్న మంత్రి, ఐలమ్మ ఆశయాలను నెరవేర్చడమే ఆమెకు మనమంతా ఇచ్చే అసలైన నివాళి అని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఆమె చూపించిన తెగువ ప్రపంచంలోనే తెలంగాణకు గుర్తింపు తెచ్చిందని కొనియాడారు. తమ హక్కుల కోసం కొట్లాడే వారికి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఐలమ్మ స్ఫూర్తితోనే రాష్ట్రంలో కేసీఆర్ పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణమ్మ, జడ్పిటిసి జీడి భిక్షం, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి ,కార్మిక సంఘం నేత వై.వీ, తదితరులు పాల్గొన్నారు.

# ధీర వనిత చాకలి ఐలమ్మ మహిళా చైతన్యానికి ప్రతీక

## రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



నిజామాబాద్,సెప్టెంబర్26 : ధీర వనిత చాకలి ఐలమ్మ మహిళా చైతన్యానికి ప్రతీక అని రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. చాకలి(చిట్యాల) జయంతి సందర్భంగా వేల్పూర్ మండల కేంద్రంలో ఆమె విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. జోహార్ చాకలి ఐలమ్మ అని నినదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, బానిసత్వ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని మంత్రి వేముల కొనియాడారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ప్రతీకగ నిలిచి ఎందరికో ఆదర్శమయ్యారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమె పోరాట స్ఫూర్తిని చాటేలా అధికారికంగా జయంతి, వర్ధంతిని నిర్వహిస్తోందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాకనే నాటి పోరాటి యోధులకు సరైన గుర్తింపు లభిస్తుందన్నారు. మంత్రి వెంట నివాళులు అర్పించిన వారిలో రైతు నాయకుడు కోటపాటి నర్సింహనాయుడు, పలువురు రజక నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో 90 వేల అమెరికా వీసాలు

హైదరాబాద్, సెప్టెంబర్26 : అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లాలనుకునే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. అమెరికా రాయబార కార్యాలయం జారీచేసే ప్రతి నాలుగు వీసాల్లో ఒక వీసా మన దేశానిదే ఉంటోంది. ఈ ఏడాది జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో రికార్డు స్థాయిలో 90 వేలకు పైగా వీసాలను జారీచేసింది. ఇదే విషయాన్ని ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం (ఎంబసీ) తాజాగా సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా వెల్లడించింది. అమెరికా చదువుల క్రేజ్ ఎంత మాత్రం తగ్గడం లేదు. కరోనా తర్వాత పరిస్థితుల తర్వాత మరింత పుంజుకుంది. నేపథ్యంలో డిమాండ్‌కు తగినట్లుగా అమెరికా సైతం వీసాలను జారీచేస్తున్నది. గత ఏడాది మొత్తంగా 1.25 లక్షల విద్యార్థి వీసాలను అమెరికా జారీచేసింది. ఏడాది వేసవిలో 82 వేల విద్యార్థి వీసాలను అందజేసింది. మరే దేశానికి ఈ స్థాయిలో వీసాలు ఇవ్వలేదని.. ఈ ఏడాది విద్యార్థి వీసాలను మరింత ఎక్కువగా జారీచేసే అవకాశాలున్నాయని ఇటీవలే ఎంబసీ ప్రకటించింది. ఈ క్రమంలోనే రికార్డు స్థాయిలో మూడు మాసాల్లోనే 90 వేలకు పైగా వీసాలను జారీచేసింది. అమెరికాలో ఏటా రెండు సార్లు ప్రవేశాలు కల్పిస్తారు.

# చంద్రబాబు అరెస్టుతో తెలంగాణకు ఏం సంబంధం

(మొదటిపేజీ తరువాయి)

పోరాటం చేస్తున్నారు. ఆయనకు న్యాయస్థానంలో ఏం న్యాయం జరుగుతుందో అది జరుగుతోంది. కోర్టుల్లో ఉండగా బయటకు వచ్చి కామెంట్ చేయొచ్చా. నాకు లోకేశ్ , జగన్ , పవన్ కళ్యాణ్ అందరూ దోస్తులే. నాకు ఆంధ్రలో తగాదాలు లేవు. ఇక్కడ లేని పంచాయితీ ఎందుకు పెడుతున్నారు. ఇక్కడ ఉన్న ఆంధ్ర ప్రజలను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు. దాన్ని మాకు ఎందుకు చుడుతున్నారు. నాకు లోకేశ్ ఫోన్ చేసి ర్యాలీలకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని అడిగారు. శాంతి భద్రతలు ఏం కావాలని అడిగా. తెలంగాణ ఉద్యమ సమయంలో కూడా ఐటి కారిడార్‌లో ఆందోళనలు జరగలేదు. అప్పటి ప్రభుత్వాలు అలా చేయలేదు. మాకు ఒక పార్టీగా ఆ అంశంపై ఎలాంటి ఆసక్తి లేదు.. మా పార్టీ వాళ్లు ఏదైనా మాట్లాడితే అది వారి వ్యక్తిగతం. దానికి మా పార్టీకి సంబంధం లేదు.. అది పార్టీ స్టాండ్ కాదన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన తర్వాత హైదరాబాద్‌లో ఆందోళనలు జరుగుతూంటే.. పోలీసులు అడ్డుకున్నారు. ఈ అంశంపై నారా లోకేష్.. తెలంగాణ మంత్రి కేటీఆర్‌కు ఫోన్ చేశారు. హైదరాబాద్‌లో ఆందోళనలకు ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబును అరెస్ట్ చేస్తే హైదరాబాద్‌లో ఆందోళనలు చేయడం ఏమిటని కేటీఆర్ అన్నారు. చంద్రబాబు అరెస్ట్ రెండు పార్టీలసమస్య అన్నారు. ధర్నాలు, ర్యాలీలు ఏపీలో చేసుకోవాలని.. తెలంగాణలో వద్దని స్పష్టం చేశారు. అయితే తెలంగాణలోని పలు చోట్ల చంద్రబాబుకు మద్దతుగా ర్యాలీలు నిర్వహిస్తున్నారు.

# హుస్నాబాద్ కాంగ్రెస్ 'కల్'’నాయక్ కౌన్ హే?

(మొదటిపేజీ తరువాయి)

గడపకు కాంగ్రెస్ పేరిట దాదాపు 80 గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ లో తప్పకుండా కాంగ్రెస్ గెలుస్తుందని క్యాడర్ తో పాటు అధిష్టానం కూడా లెక్క లేసుకుంది. ఈ పరిస్థితుల్లో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఎంట్రీతో సీన్ మారిపోయింది. ప్రభాకర్ హుస్నాబాద్ లో పోటీ చేయడానికి సిద్ధం కావడంతో క్యాడర్ రెండు ముక్కలు అయింది.

**వాట్సాప్‌లో పోస్టుల దుమారం :** తమ లీడర్ కే టికెట్ అంటూ వాట్సప్ గ్రూపుల్లో చర్చ మొదలయింది. ఇది కాస్త ముదిరి రోడ్ల మీద గొడవల వరకు వచ్చింది.

### గెలవలేకనే పొన్నం కరీంనగర్ ను వదిలారా..?

మాజీ ఎంపీ ప్రభాకర్ కరీంనగర్ పార్లమెంట్ నుంచి ఒక్కసారి ఎంపీగా గెలిచి ఆ తర్వాత ఏ ఎన్నికల్లోనూ గెలువలేక పోతున్నారు. కరీంనగర్ అసెంబ్లీ నుంచి కూడా పోటీ చేసి ఓడిపోవడంతో ఈసారి హుస్నాబాద్ కు మఖాం మార్చారు. దీన్నే ఇప్పుడు ప్రవీణ్ రెడ్డి అనుచరులతో పాటు కొంత మంది స్థానిక పార్టీ నాయకులు ప్రశ్నిస్తున్నారు. బలమైన నేతగా పేరున్న పొన్నం సొంత ఇలాకాలో గెలవలేక ఇతరుల సీట్ పై కన్నేయడం ఏంటని మండిపడుతున్నారు. పొన్నంకు నిజంగా అంత బలమే ఉంటే కరీంనగర్ లో పోరాడి గెలువాలని, లేదంటే పార్టీ బలహీనంగా ఉన్న సిరిసిల్లలో కేటీఆర్ పై పోటీ ఎందుకు చేయడం లేదంటున్నారు. పొన్నం రాకపోయినా ఇక్కడ కాంగ్రెస్ గెలిచేదనీ, పొన్నం ఎంట్రీ ఇచ్చి కార్యకర్తల్లో చీలిక సృష్టిస్తున్నారని పేర్కొంటున్నారు.

### సొంత ఇలాకాలోనే క్యాడర్ ను కాపాడుకోలేని పొన్నం

ఇంట గెలిచి రచ్చ గెలువాలనే సామెతను కాంగ్రెస్ కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు. తమ నేత బలమైన నేత అని పొన్నం వర్గం అంటే, మరి సొంత ఇలాకాలో పార్టీ క్యాడర్ ను ఎందుకు కాపాడుకోలేక పోయారని మరో వర్గం వాదిస్తుంది. హుస్నాబాద్ లో కూడాఓడిపోతే మరో అసెంబ్లీ సీట్ కోసం పరుగులు తీస్తారా..? బలమైననేతకుఇదిభవ్యంగానేఅనిపిస్తుందా అని ప్రశ్నిస్తున్నారు?.

### కమిటీల్లో చోటు కోసం పొన్నంకు ప్రవీణ్ రెడ్డి మద్దతు

వాస్తవానికి కొన్ని నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచా రంలో భాగంగా కొన్ని కమిటీలు వేసింది. వీటిలో ఏ కమిటీలోను పొన్నం ప్రభాకర్ కు చోటు దక్కలేదు. దీంతో పొన్నం ప్రభాకర్ తీవ్ర అసంతృప్తిని లోనయ్యారు. పొన్నం ప్రభాకర్ కు ఏ కమిటీల్లో చోటు దక్కకపోవడంతో స్వయంగా ప్రవీణ్ రెడ్డి తన అనుచర గణంతో వెళ్లి టిపిసీసీ కార్యాలయం ఎదుట పొన్నంకు మద్దతుగా నిలిచారు. అధిష్టాన పెద్దలను కలిసి పొన్నంకు తగిన స్థానం కల్పించాలని కోరారు. ఈ విషయాన్నే ఇప్పుడు ప్రవీణ్ రెడ్డి వర్గం గుర్తు చేస్తుంది.

### పొన్నం అంటే ప్రవీణ్ రెడ్డికి అభిమానం

పొన్నం అంటే ప్రవీణ్ రెడ్డికి ఎంతో గౌరవం ఉందని, పొన్నం ఎంపీగా ఉంటే అన్ని విధాల సహాయ సహకారాలు అందించే వారని పేర్కొంటున్నారు. కానీ మద్దతుగా నిలిచిన వ్యక్తి సీట్ కే పొన్నం ఎసరు పెట్టడం భావ్యం కాదని వాదిస్తున్నారు.

### మాజీ ఎమ్మెల్యే వైపే అధిష్ఠానం మొగ్గు.... అలిగిరెడ్డికే గెలిచే అవకాశాలు ఎక్కువ

ఒకరు మాజీ ఎమ్మెల్యే, మరొకరు మాజీ ఎంపీ కావడంతో హుస్నాబాద్ టికెట్ ఎవరికి కేటాయిస్తారు అనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం మాత్రం మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యే సతీశ్ బాబు స్థానికుడు కాకపోవడంతో సౌమ్యుడు, బలమైన స్థానిక నాయకుడి వైపు అధిష్టానం



చూస్తోంది. ప్రవీణ్ రెడ్డి ఎమ్మెల్యే గా ఉన్న సమయంలో హుస్నాబాద్ కు చేసిన సేవలు, అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నాయి.

### ప్రవీణ్ రెడ్డికి సహకార సంఘం అదనపు బలం

హుస్నాబాద్ కు రెవెన్యూ డివిజన్ రావడంలో మాజీ ఎమ్మెల్యే కృషిని ప్రజలు ఇంకా మరిచిపోక పోవడం, ముల్కనూర్ సహకార బ్యాంక్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేయడం వంటివి ప్రవీణ్ రెడ్డికి లాభించే అంశాలు గా ఉన్నాయి. గతంలో ఒకసారి టికెట్ విషయంలో ప్రవీణ్ రెడ్డికి అన్యాయం జరిగిందని, దీంతో హుస్నాబాద్ లో గెలిచే సీట్ ను కోల్పోయామని అధిష్టానం పెద్దలు భావిస్తున్నారు. ఈసారి మాజీ ఎమ్మెల్యే కు మరో అవకాశం ఇవ్వాలని, పొన్నం ను మరోసారి ఎంపీ గా దింపడం ద్వారా ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ కు బలం చేకూరుతుందని భావిస్తున్నట్లు సమాచారం.

# ఖలిస్థానీ ఉగ్రవాది అర్ష్‌దీప్‌కు ఐఎస్ఐతో సంబంధాలు

(మొదటిపేజీ తరువాయి)

దాడులకు కుట్రలు పన్నాడని, ఈ మేరకు ఇద్దరు ఉగ్రవాదులకు పని అప్పగించినట్టు తెలుస్తున్నది. ఈ మేరకు ఇటీవల అరెస్టు చేసిన ఇద్దరు ఉగ్రవాదుల కేసులో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ దర్యాప్తులో సంచలన విషయాలో బయటపడ్డాయని, అరెస్టు చేసిన ఇద్దరు అనుమానిత ఉగ్రవాదుల్లో ఒకడు తాను అర్ష్‌దీప్ దల్లాతో టచ్‌లో ఉన్నట్టు అంగీకరించాడని, పంజాబ్‌లో ఉగ్రదాడులు చేయాలని సూచించినట్టు విచారణలో పోలీసులు చార్జిషీట్‌లో పేర్కొన్నట్టు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. లష్కరే గ్రూపునకు చెందిన ఉగ్రవాది సుహైల్‌తో దల్లాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. నిజ్జర్‌కు సన్నిహితుడిగా పేర్కొన్న అర్ష్‌దీప్ దల్లాపై భారత్‌లో దాదాపు 25 కేసులు ఉన్నాయి. అతను 2020లో కెనడాకు పారిపోయినట్టు నిఘా వర్గాల సమాచారం.

## వినాయక నిమజ్జనానికి ఏర్పాటు పూర్తి

### సాఫీగా, సజావుగా సాగేందుకు అన్ని చర్యలు

### ఆరు వేల మంది పోలీసులతో బందోబస్తు

### రాచకొండ కమిషనర్ చౌహాన్

హైదరాబాద్,సెప్టెంబర్26 : రాచకొండ పరిధిలో వినాయక నిమ్మజ్జనోత్సవంకు అన్ని రకాల ఏర్పాట్లు చేశాము అని రాచకొండ కమిషనర్ చౌహాన్ తెలిపారు. సాఫీగా, సజావుగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకున్నాము.. దేశంలోనే తెలంగాణలో ఈ మూడు కమిషనరేట్ల పరిధిలో జరిగే నిమజ్జనం పెద్దదని భావిస్తున్నాం.. ఇతర ప్రాంతాల నుంచి నిమజ్జనం చూడటానికి వస్తారు అని ఆయన అన్నారు. ఈ ఏడాది ఆరు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాము.. ఎక్కడైనా అనుమానిత వస్తువు కనపడ్డ, అనుమానిత వ్యక్తులు కనిపించిన డయల్ 100 కు కాల్ చేయండి అని రాచకొండ సీపీ చౌహాని పిలుపునిచ్చారు. రాచకొండ పరిధిలో సుమారు 11 వేల విగ్రహాలు నిమజ్జనం జరుగనున్నాయని సీపీ చౌహాన్ తెలిపారు. బాలాపూర్ గణనాథుడు లడ్డూ వేలం ముగిసిన తరువాత నిమజ్జనానికి మధ్యాహ్నం 12 గంటలకు కదిలే అవకాశం ఉంది.. పికెట్లను ఏర్పాటు చేశాము, 3600 సీసీ కెమెరాలతో నిఘా ఉంటుంది అని ఆయన పేర్కొన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో మొత్తం ఆరు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశాం.. మరో వెయ్యి మందితో అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాము.. సుమారు 6 వందల మంది ట్రాఫిక్ సిబ్బంది వినాయక నిమజ్జన కార్యక్రమంలో విధులు నిర్వహిస్తారు.. 56 చిన్నా, పెద్ద చెరువులు ఉన్నాయి.. షీటీమ్స్, క్రైమ్ టీమ్ లతో పాటు వాచ్ టవర్స్ ఏర్పాటు చేశాం.. మొత్తం 11 వేల విగ్రహాలు రిజిస్టర్డ్ చేసుకున్నారు.. ఇంకా రిజిస్టర్ చేసుకొని విగ్రహాలు చాలానే ఉంటాయని సీపీ చౌహాన్ వెల్లడించారు.

## జ్యువెలరీ షోరూంలో రూ. 25 కోట్లు నగలు దోపిడీ

న్యూఢిల్లీ,సెప్టెంబర్26 : దేశ రాజధాని ఢిల్లీలోని జంగ్‌పురాలోని భోగల్‌లో ఓ భారీ చోరీ జరిగింది. ఢిల్లీలోని భోగల్‌లోని ఉమ్రావ్ జ్యువెలర్స్ షోరూంలో అర్థరాత్రి దొంగలు చొరబడి సుమారు రూ.25 కోట్ల విలువైన ఆభరణాలను ఎత్తుకెళ్లారు. చాలా సేపు పక్కా ప్రణాళికతో జ్యువెలరీ షోరూం పైకప్పుకు, గోడకు రంధ్రాలు చేసి స్ట్రాంగ్‌రూమ్‌లోకి దొంగ ప్రవేశించినట్లు తెలిసింది. ఆ జ్యువెలరీ షాప్‌లో ఉన్న సుమారు 25 కోట్ల విలువైన బంగారు ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లారు. చోరీ చేయడానికి ముందు దొంగలు సీసీటీవీ కెమెరాలను డిస్‌కనెక్ట్ చేశారు. లాకర్లు ఉన్న స్ట్రాంగ్‌రూమ్‌కు రంధ్రం చేసి దొంగలు చోరీకి పాల్పడ్డారు.ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగినట్లు భావిస్తున్న పోలీసులు, సీసీ కెమెరాలను పరిశీలించి ఆధారాల కోసం వెతుకుతున్నారు. నాలుగు అంతస్తులు ఉన్న ఆ భవనంలోకి పై అంతస్తు నుంచి దొంగలు చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉన్న స్ట్రాంగ్‌రూమ్‌ను దొంగలు పగలగొట్టారు. స్ట్రాంగ్‌రూమ్‌లోకి ప్రవేశించేందుకు దొంగలు గోడకు భారీ రంధ్రాన్ని డ్రిల్ చేశారు. లాకర్‌లో ఉన్న ఆభరణాలతో పాటు షోరూమ్ డిస్‌ప్లేలో ఉన్న బంగారాన్ని కూడా ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న నిజాముద్దీన్ పోలీస్‌స్టేషన్ ఘటనా స్థలానికి చేరుకుని ఆదివారం అర్ధరాత్రి జువెలరీ షోరూంలో దొంగలు చొరబడి ఉంటారని అనుమానిస్తున్నారు. జ్యువెలరీ షోరూంలోని ఫుటేజీని, సమీపంలో అమర్చిన సీసీ కెమెరాలను స్కాన్ చేయడమే కాకుండా, సమీపంలోని వ్యక్తులను కూడా పోలీసులు విచారిస్తున్నారు. దొంగతనం కేసు నమోదు చేసి, దర్యాప్తులో నిమగ్నమైన ఢిల్లీ పోలీసు బృందం సోమవారం నగల షోరూమ్‌కు సెలవు అని చెప్పారు. మంగళవారం ఉదయం షోరూమ్‌ను ప్రారంభించిన తర్వాత ఈ విషయం వెలుగులోకి వచ్చింది. షోరూం యజమాని సంజీవ్ జైన్ మాట్లాడుతూ.. ఆదివారం షాపు మూసేశామని, సోమవారం సెలవు కావడంతో మంగళవారం ఉదయం షాపు తెరిచి చూడగా షాపు మొత్తం దుమ్ము, స్ట్రాంగ్ రూం గోడకు రంధ్రం పడి ఉందని తెలిపారు. లోపలికి వెళ్లి చూడగా దొంగలు ఉన్నదంతా దోచుకెళ్లారు. దాదాపు రూ.20-25 కోట్ల విలువైన ఆభరణాలను దుకాణంలో ఉంచారు. దొంగలు దుకాణం పైకప్పు నుంచి లోపలికి ప్రవేశించారు. షోరూం పైకప్పు, గోడ పగులగొట్టి లోపలికి చొరబడిన దొంగలు సులువుగా చోరీకి పాల్పడ్డారని జైన్ తెలిపారు. సీసీటీవీ సహా అన్నీ ధ్వంసమయ్యాయి. పోలీసులు ఇంకా విచారిస్తున్నారు. పోలీసులు జ్యువెలరీ షోరూమ్ సిబ్బందిని కూడా విచారించారు, త్వరలో ఆధారాలు దొరుకుతాయని పేర్కొన్నారు

## పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో అమెరికా రాయబారి పర్యటన

న్యూఢిల్లీ,సెప్టెంబర్26 : పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్(పీఓకే)లో గత వారం అమెరికా రాయబారి పర్యటించారు. ఇప్పుడు ఇదే వివాదానికి కారణమైంది. పాకిస్తాన్ దేశంలో అమెరికా రాయబారిగా ఉన్న డోనాల్డ్ బ్లోమ్ పీఓకేలో పర్యటించారు. గిల్గిత్ బాల్టిస్తాన్ లో యూఎస్ బృందం పర్యటించడాన్ని భారత్ తప్పుపట్టింది.కాగా ఈ వివాదంపై భారత్ లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి స్పందించారు. పాకిస్తాన్ లోని అమెరికా రాయబారి గురించి నేను స్పందించలేదు.. కానీ దీని కన్నా ముందు జీ20 సమయంలో జమ్మూ కాశ్మీర్ సందర్శించిన అమెరికా బృందంలో ఉన్నాడని అన్నారు. డొనాల్డ్ బ్లోమ్ ఆరు రోజులు గిల్గిత్ బాల్టిస్తాన్ లో పర్యటించారు. జమ్మూ కాశ్మీర్ అంశాన్ని భారత్, పాకిస్తాన్ ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలి, అమెరికాతో సమా మూడో పక్షం ఈ సమస్యలో కలుగజేసుకోదని గార్సెట్టి అన్నారు. ఇక కెనడా, ఇండియా వివాదంపై కూడా ఆయన స్పందించారు. కెనడియన్ పార్లమెంట్ లో నాజీ యుద్ధంలో పాల్గొన్న వ్యక్తికి స్టాండింగ్ ఒవేషన్ ఇవ్వడంపై, ప్రతీ ఒక్కరు తప్పును గుర్తించారని భావిస్తునట్లు వెల్లడించారు. ఖలిస్తాన్ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యపై అమెరికా సమాచారం పంచుకోవడంపై ఆయన వ్యాఖ్యానించేందుకు నిరాకరించారు.

## భారత్‌తో సైనిక సంబంధాలను ప్రభావితం చేయదు

### ద్వైపాక్షిక సైనిక సంబంధాలపై ప్రభావం ఉండదు

### కెనడా డిప్యూటీ ఆర్మీ చీఫ్ మేజర్ జనరల్ పీటర్ స్కాట్

న్యూఢిల్లీ,సెప్టెంబర్26 : భారత్, కెనడాల మధ్య తాజా దౌత్య వివాదం కొనసాగుతున్న ద్వైపాక్షిక సైనిక సంబంధాలపై ప్రభావం చూపబోదని, ఈ విషయాన్ని రాజకీయ స్థాయిలో పరిష్కరించాలని కెనడా డిప్యూటీ ఆర్మీ చీఫ్ మేజర్ జనరల్ పీటర్ స్కాట్ మంగళవారం అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న ఇండో-పసిఫిక్ ఆర్మీ చీఫ్స్ కాన్ఫరెన్స్ లో కెనడియన్ ప్రతినిధి బృందానికి స్కాట్ నాయకత్వం వహిస్తున్నారు. దీనికి 30కి పైగా దేశాల నుండి సైనిక ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ భారత్, కెనడాల మధ్య దౌత్య వివాదం తమ ప్రభావం చూపదని స్కాట్ పేర్కొన్నారు. తాము సమస్యను రాజకీయ స్థాయికి వదిలేస్తామని, దానిని పరిష్కరించడానికి ప్రయత్నించామని ఆయన చెప్పారు. మేజర్ జనరల్ స్కాట్ మాట్లాడుతూ.. తాము ఢిల్లీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నందుకు సంతోషంగా ఉన్నామని, ఈ సమయంలో సమస్యను పెద్దదిగా చేసే విషయాలను తాము పట్టించుకోమన్నారు. జూన్‌లో ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్‌ను హతమార్చడంలో భారతీయ ఏజెంట్ల ప్రమేయం ఉన్నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన ఆరోపణల నేపథ్యంలో భారత్, కెనడా మధ్య సంబంధాలు తీవ్ర ఒత్తిడికి గురయ్యాయి. భారత్ ఆ ఆరోపణలను అసంబద్ధమని, ప్రేరేపితమైనవని తోసిపుచ్చింది. ఈ కేసుకు సంబంధించి కెనడా ఒక భారతీయ అధికారిని బహిష్కరించినందుకు టిట్-ఫర్-టాట్ ఎత్తుగడలో కెనడియన్ సీనియర్ దౌత్యవేత్తను భారత్ బహిష్కరించింది. "ఇది రాజకీయ స్థాయిలో మన రెండు దేశాల మధ్య సమస్య. ఖచ్చితంగా మన ప్రధానమంత్రి ఆయన హౌస్ ఆఫ్ కామన్స్‌లో లేచి, ప్రస్తుతం కొనసాగుతున్న స్వతంత్ర దర్యాప్తుపై భారతదేశం సహకారాన్ని అభ్యర్థిస్తూ ఒక ప్రకటన చేసారు," కెనడియన్ ఆర్మీ అధికారి తెలిపారు. ఇది రెండు దేశాల సైన్యాలపై ఎలాంటి ప్రభావం చూపదని, తాను సోమవారం రాత్రి భారత ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండేతో మాట్లాడినట్లు చెప్పారు. ఇది రాజకీయ సమస్య అని, తమ సంబంధాలపై ఎటువంటి జోక్యం లేదని అంగీకరించామని మేజర్ జనరల్ స్కాట్ పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాన్ని నిర్ధారించడానికి ఒక ఉమ్మడి వ్యూహాన్ని రూపొందించడానికి భారత సైన్యం ఇండో-పసిఫిక్ ఆర్మీ చీఫ్‌ల రెండు రోజుల సమ్మేళనాన్ని నిర్వహిస్తోంది. కాన్ఫరెన్స్‌లో ఆర్మీ స్టాఫ్ చీఫ్ జనరల్ పాండే తన ప్రారంభ ప్రసంగంలో.. ఇండో-పసిఫిక్ కోసం భారతదేశపు దృక్పథం అన్ని దేశాల సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రతను గౌరవిస్తుందని అన్నారు.

# సింగరేణి యాజమాన్యం కీలక నిర్ణయం

- లాభాల వాటాలో 32 శాతం
- సింగరేణి ఉద్యోగులకు రూ.700 కోట్ల ఇన్సెంటివ్స్

హైదరాబాద్,సెప్టెంబర్26 : 2022 -23 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి లాభాల వాటాలో 32 శాతం ఉద్యోగులకు స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సింగరేణి యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులకు 700 కోట్ల రూపాయల ఇన్సెంటివ్స్ ఇచ్చేందుకు యాజమాన్యం నిర్ణయించుకుంది. ఇక, సింగరేణి కార్మికులకు యాజమాన్యం శుభవార్త చెప్పింది. 11వ వేజ్ బోర్డు బకాయిలు రూ.1450 కోట్లు సింగరేణి కార్మికుల ఖాతాల్లో జమ కావడంతో కార్మికుల కళ్లలో ఆనందం నింగికి ఎగిసింది. తెలంగాణ సర్కార్ చెప్పినట్టే వారి ఖాతాల్లో డబ్బులు జమ కావడంతో సింగరేణి కార్మికుల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ మేరకు సింగరేణి డైరెక్టర్ (ఫైనాన్స్) ఎన్.బలరాం నిర్ణయం తీసుకున్నారు. ఇంత పెద్ద మొత్తం ఒకేసారి చెల్లించడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారి అని తెలిపారు. ఆదాయపు పన్ను, సీఎంపీఎఫ్‌లో జమ చేయాల్సిన మొత్తం మినహా మిగిలిన మొత్తాన్ని కార్మికుల ఖాతాల్లో జమ చేశారు. అంతేకాదు, త్వరలో దసరా పండుగలోపు లాభాల వాటాతో పాటు దీపావళి బోనస్‌ను చెల్లించడానికి సిద్ధంగా ఉంది. సీఎం కేసీఆర్ ప్రకటించిన రూ.700 కోట్ల లాభాల బోనస్ ను దసరా లోపు చెల్లించేందుకు ఏర్పాట్లు చేశామని బలరాం ప్రకటించారు. దీపావళి బోనస్ పీఎల్ ఆర్ ముందుగానే చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని.. బకాయిలు, బోనస్ చెల్లింపులపై కొందరు అనవసర అపోహలు సృష్టిస్తున్నారని, వాటిని కార్మికులు నమ్మవద్దని కోరారు. బకాయిలు, బోనస్‌ల చెల్లింపునకు ఏర్పాట్లు చేస్తుంది. పెద్ద మొత్తంలో బకాయిలు పొందిన కార్మికులు ఈ సొమ్మును పొదుపుగా వినియోగించి తమ కుటుంబాల భవిష్యత్తుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమం కోసం పాటుపడుతుందని, ఉద్యోగులు కూడా తమ పనివేళలను సద్వినియోగం చేసుకుని సంస్థ అభివృద్ధికి పాటుపడాలన్నారు. వారు కూడా మరిన్ని ప్రయోజనాలు, సంక్షేమం పొందాలని కోరారు. ఈ వేతన బకాయిలు పొందిన వారిలో రామగుండం-1 ఏరియా హెడ్ ఓవర్‌మెన్ వేముల సుదర్శన్ రెడ్డి సింగరేణి టాపర్‌గా నిలిచారు. 9.91 లక్షలు మొదటి స్థానంలో ఉండగా.. రామగుండం-2 ప్రాంతానికి చెందిన ఈఐపీ ఆపరేటర్ మీర్జా ఉస్మాన్ బేగ్ రెండో స్థానంలో రూ. 9.35 లక్షలు, మూడో స్థానంలో రూ. 9.16 లక్షలతో శ్రీరాంపూర్ ఏరియా హెడ్ ఓవర్‌మెన్ ఆడెపు రాజమల్లు. సింగరేణి భవన్‌లో అత్యధిక బకాయిలు పొందిన లచ్చయ్య (రూ. 6.97 లక్షలు), రవిబాబు (రూ. 6.81 లక్షలు), సత్యనారాయణరెడ్డి (రూ. 6.69 లక్షలు)లకు డైరెక్టర్ బలరాం, జీఎం సురేష్ చెక్కులను అందించారు. బకాయిలు అందడమే కాకుండా.. దసరా పండుగలోపు లాభాల వాటాతో పాటు దీపావళి బోనస్ కూడా ఇస్తామని చెప్పడంతో కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు.

## కవితకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

సీఆర్పీసీకి విరుద్ధం అంటూ ఆమె మొదటి నుంచి వాదిస్తున్నారు. నళిని చిదంబరం తరహాలో ఇంటివద్దే తనను విచారణ జరపాలని ఆమె కోరుతున్నారు. ఈ క్రమంలో దర్యాప్తు సంస్థల తీరును తప్పుబడుతూ ఆమె సుప్రీంలో పిటిషన్ వేశారు.ఆ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ సాగుతోంది. అయినప్పటికీ ఈడీ మరోసారి నోటీసులు జారీ చేసింది. తన పిటిషన్ విచారణలో ఉండగా.. నోటీసులు ఎలా జారీ చేస్తారని ఈడీ తీరును ప్రశ్నించారామె. అంతే కాదు తాను విచారణకు రాలేనని ఈడీకి స్పష్టం చేశారు. కవిత బిజీగా ఉంటే నోటీసుల విషయంలో పది రోజుల సమయం పొడగిస్తామని గత విచారణలో ఈడీ కోర్టుకు తెలిపింది. ఈ క్రమంలో నేటితో పదిరోజుల గడువు ముగిసింది. ఇవాళ్టి విచారణ సందర్భంగా.. కవిత పిటిషన్‌పై విచారణ కొనసాగుతున్నందున తదుపరి విచారణలోపు ఎలాంటి నోటీసులు జారీ చేయొద్దని సుప్రీం కోర్టు, ఈడీకి స్పష్టం చేసింది. సిఆర్పిసి సెక్షన్ 160 ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఉల్లంఘించిందని కవిత తరపు న్యాయవాదులు గతంలో వాదించారు. చట్ట ప్రకారం దర్యాప్తు సంస్థలు మహిళను ఇంటి దగ్గరే విచారణ జరపాలని, కానీ వ్యక్తిగతంగా హాజరుకావాలని తనకు సెక్షన్ 50 ప్రకారం నోటీసులు జారీ చేయడం చట్ట విరుద్ధమని కవిత తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకువెళ్లారు. అంతేకాదు వాంగ్మూలం నమోదు చేసేటప్పుడు న్యాయవాది సమక్షంలో వీడియో చిత్రీకరణకు ఉత్తర్వులు జారీ చేయాలని కోర్టును కోరారు. అయితే పీఎంఎల్ఏ కేసుల్లోకి సెక్షన్ 160 వర్తించదని ఈడీ తరపు న్యాయవాది పేర్కొన్నారు. పి ఎం ఎల్ ఏ సెక్షన్ 50ని ధర్మాసనానికి వివరించారు. చట్ట ప్రకారం ఎవరినైనా విచారణకు పిలిచే అధికారాలు ఈడికి ఉన్నాయని ఈడి తరపు న్యాయవాది ఎస్వీ రాజు తమ వాదన వినిపించారు. నవంబర్ 20వ తేదీ వరకూ కవితను విచారణ చేయడం లేదా అరెస్టు చేయడం వంటి పరిణామాలు ఉండే అవకాశం లేదు.

## మాట తప్పని నాయకుడు కేసీఆర్

(మొదటిపేజీ తరువాయి)

వారంలోపు రజకుల ఫంక్షన్ హాల్ కోసం స్థలం అప్పగిస్తానని హామీనిచ్చారు. సిద్దిపేట ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంకు చాకలి ఐలమ్మ ఆడిటోరియంగా నామకరణం చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఐలమ్మ అంటేనే ఉద్యమ స్ఫూర్తి.. పేదల పక్షాన పోరాడిన వీర వనిత అని మంత్రి ఆకాంక్షించారు. ఆమె పోరాటం వల్లనే ఎంతో మందిని కాపాడింది. సీఎం కేసీఆర్ ఐలమ్మ స్ఫూర్తితోనే పోరాడటం వల్లనే రాష్ట్రం వచ్చింది. రాష్ట్రం వచ్చాక ఎంతో మంది ఉద్యమకారులను గుర్తించి జయంతి, వర్ధంతిలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు రజకులను పట్టించుకోలేదు. జిల్లా వ్యాప్తంగా 500 మంది రజకులకు ఆర్థిక సహాయం అందించాం. రైతులకు ఇచ్చే రైతుబంధు, మిషన్ భగీరథ పథకాలు మోదీ కాపీ కొట్టారని, అయినా దేశంలో ఇప్పటికే 30 శాతం మందికి నీళ్ళు అందుతున్నాయని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా గవర్నర్ తమిళిసై తీరు

(మొదటిపేజీ తరువాయి)

చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు అసెంబ్లీ హాలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ కవిత.. ఐలమ్మకు పుష్పాంజలి ఘటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ అభ్యర్థులను గవర్నర్ తమిళిసై తిరస్కరించడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇద్దరు కూడా ఎమ్మెల్సీలుగా అనర్హులని పేర్కొంటూ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. గవర్నర్ పదవి చేపట్టేముందు ఫక్తు రాజకీయ పదవిలో ఉన్న తమిళి సై సైతం రాజకీయాల్లో ఉన్నందునే ఇద్దరి అభ్యర్థిత్వాల తిరస్కరణకు కారణమని చెప్పటం రాజకీయం కాక మరేమిటని బీఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న తమిళిసై రాష్ట్ర గవర్నర్‌గా నియమితులు కావచ్చుకానీ.. దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా ఉంటే తప్పేమిటి? అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వారిద్దరూ అర్హులని చెప్పడానికి ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జూలై 31న సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి, గవర్నర్ కోటాకు సరితూగే దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను ఎంపిక చేసింది. అయితే, ఆ ఇద్దరికీ రాజకీయ నేపథ్యంఉందని,ఈ కారణంగానే వారి అభ్యర్థిత్వాలను తిరస్కరించేందుకు ప్రధాన కారణమని గవర్నర్ తమిళి సై పేర్కొనటం రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్నది. రాజ్యాంగ పదవిలో ఉంటూ రాజకీయాలు చేయ ట మే పరమావధిగా తమిళి సై వ్యవహారశైలి ఉందని మరోసారి రుజువైందని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్నారు. ా రాష్ట్రాల్లో గవర్నర్ల వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. గవర్నర్లే ఇలా వ్యవహరించడం దురదృష్ట కరమన్నారు. రాజ్యాంగ వ్యవస్థలకు పరిధులు, పరిమితులు ఉంటాయని తెలిపారు. బీసీ వర్గాలకు బీఆర్ఎస్ పార్టీ పెద్దపీట వేస్తున్నదని కవిత చెప్పారు. తమది బీసీ వ్యతిరేక పార్టీ అని బీజేపీ మరోసారి నిరూపించుకున్నదని వెల్లడించారు. కమలం పార్టీ వైఖరిని తెలంగాణ ప్రజలు గమనించాలన్నారు. కాగా, ఉద్యమకారులు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలను గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా ప్రతిపాదిస్తూ ప్రభుత్వం పంపిన ఫైలును గవర్నర్ తిరస్కరించిన విషయం తెలిసిందే.

## ఆర్మేనియా గ్యాస్ స్టేషన్‌లో పేలుడు

### 20 మంది మృతి, 300 మందికి గాయాలు

న్యూఢిల్లీ,సెప్టెంబర్26 : ఆర్మేనియా, అజర్ బైజాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత నడుస్తోంది. ఈ రెండు దేశాల మధ్య నగర్నో-కారాబఖ్ ప్రాంతం వివాదాస్పదంగా మారింది. ఈ ప్రాంతంలోని ఆర్మేనియన్లపై అజర్ బైజాన్ దాడులు చేస్తుంది. ఈ నేపథ్యంలో అక్కడి నుంచి తరలివెళ్తున్న ఆర్మేనియన్లు భారీ ప్రమాదం బారిన పడ్డారు. గ్యాస్ స్టేషన్ వద్ద భారీ ప్రమాదం సంభవించడంతో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో 300 మంది గాయపడ్డారు. నాగర్నో-కారాబఖ్ ప్రాంతంలోని ఆర్మేనియా సైనిక బలగాలపై అజర్ బైజాన్ సైన్యం దాడులు జరుపుతోంది. దీంతో పెద్ద ఎత్తున ఆ ప్రాంతం నుంచి ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్తున్నారు. ఇలా వెళ్లే క్రమంలోనే ఓ గ్యాస్ స్టేషన్ వద్ద పేలుడు సంభవించినట్లు అధికారులు వెల్లడించారు. తీవ్రంగా గాయపడిన వారికి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. సురక్షిత ప్రాంతాలకు వెళ్లేందుకు కార్లు పెద్ద ఎత్తున గ్యాస్ స్టేషన్లు, రోడ్లపై బారులు తీరాయి. స్టెపనాకెర్ట్ నగరం వెలుపల ఉన్న గ్యాస్ స్టేషన్లో పేలుడు సంభవించింది. సోమవారం ఈ పేలుడు సంభవించింది. అజర్ బైజాన్ మిలిటరీ యాక్షన్ వల్ల ఈ ప్రాంతంలోని 13,500 మంది సరిహద్దును దాటి పారిపోయారని ఆర్మేనియా ప్రభుత్వం తెలిపింది. ఆర్మేనియాను నగర్నో కారాబఖ్ ను కలిపేప్రధాన రహదారిని అజర్ బైజాన్ దళాలు అదుపులోకి తీసుకున్నాయి. ఆర్మేని యా-అజర్ బైజాన్ మధ్య నగర్నో-కారాబాఖ్ ప్రాంతం వివదాస్పదంగా ఉంది. ఈ రెండు దేశాలు ఈ ప్రాంతంపై పట్టుకోసం పోరాడు తు న్నాయి. ముఖ్యంగా ఆర్మేనియాను ఓడించేం దుకు టర్కీ, పాకిస్తాన్‌వంటిదేశాలు అజర్ జైజాన్‌కి మద్దతు తో పాటు సైనిక సాయం అందిస్తున్నాయి.

## ప్రచారాస్త్రాలపై కాంగ్రెస్ దృష్టి

(మొదటిపేజీ తరువాయి)

పార్టీని వెనక్కి లాగుతోంది. కలసి సాగాలన్న సదాశయం కానరావడం లేదు. ఈ క్రమంలో పార్టీ అధిష్టానం వచ్చే ఎన్నికల్లో గెలుపే పరమావధిగా కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు, ప్రణాళికలకు మరింత పదును పెడుతోంది. కీలక డిక్లరేషన్ల ప్రకటన, బడా నేతల చేరికలతోపాటు ఇటివలే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గేల సమక్షంలో ముగిసిన భారీ బహిరంగ సభ పార్టీలో జోష్‌ను మరింత పెంచింది. మరోవైపు అభ్యర్థుల ఎంపిక విషయంలో పార్టీ అధిష్ఠానం ఈసారి చాలా పకడ్బందీగా వ్యవహరిస్తోంది. అభ్యర్థుల ఎంపిక విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. త్వరలోనే తొలి జాబితా ప్రకటించొచ్చని నివేదికలు వెలువడుతున్నాయి. ఈ విషయాలు పక్కన పెడితే.. తాజాగా ప్రచార కార్యక్రమాలను సైతం ఉధృతం చేయాలని తెలంగాణ కాంగ్రెస్ నిర్ణయించింది. కెసిఆర్ అవినీతి కార్యక్రమాలపై ఫోకస్ పెట్టారు. ఎక్కడెక్కడ అవినీతి జరిగిందన్నది ఆరా తీస్తున్నారు. మిషన్ భగీరథ, కాళేశ్వరం, ధరణి వంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించారు. వినూత్నంగా ఓటర్లకు చేరువయ్యేలా ప్రచారాస్త్రాలను సిద్ధం చేస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని జనాల్లోకి బలంగా తీసుకెళ్లడమే లక్ష్యంగా కాంగ్రెస్ సన్నద్ధమవుతోంది. ముఖ్యంగా సోషల్ మీడియాలో ట్రెండింగ్, యువతను విశేషంగా ఆకట్టుకుంటున్న అంశాలను ప్రచారాస్త్రాలుగా మలచు కుంటోంది. తద్వారా యువతను ఆకట్టుకోవాలని భావిస్తోంది. సాధ్యంకాని హామీలు ఇచ్చి బీఆర్ఎస్ కుంభకోణాలు, అవినీతికి పాల్పడ్డారంటూ ఆరోపించింది. యువ తను ఆకట్టుకునేలా ఉన్న ఈ ఫొటోలో కాళేశ్వరం, కోల్ స్కామ్, పేపర్ లీక్ స్కామ్, ఢిల్లీ లిక్కర్ స్కామ్, జీవో 111 స్కామ్, ధరణి పోర్టల్ స్కామ్, ఓఆర్ఆర్ స్కామ్ అని పేర్లను జోడించింది. ఈ స్కాములన్నీ మన కుటుంబాన్ని ఒక్కటి చేయాలని పిలుపునిచ్చింది. కమిషన్ కాకతీయ అంటూ బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ వ్యంగ్యాస్త్రాలు సంధించింది. కాంట్రాక్టర్లు చెరువులు తవ్వితే.. కేసీఆర్ కమిషన్లు తోడాడు అని, '30శాతం కమిషన్' అని పేర్కొంది. ఇదే సందర్భంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని సిఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రకటించారు. అందుకు తమవద్ద కార్యాచరణ ఉందన్నారు. మరోవైపు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థుల ఖరారుకు కాంగ్రెస్ కసరత్తు ముమ్మరం చేసింది. ఒకేసారి అన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించి.. ప్రచారంలోకి దిగాలనేది పార్టీ తాజా వ్యూహమని తెలుస్తోంది. ఇప్పటికే అత్యధిక స్థానాలకు అభ్యర్థుల ఖరారు పూర్తయినట్లు సమాచారం. కొన్ని నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులు లేకపోవడంతో.. అవసరమైతే ఇతర పార్టీల నుంచి నేతలను చేర్చుకునే అంశంపై దృష్టి సారించింది. ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి టికెట్లు ఇచ్చే నియోజకవర్గాల్లో స్థానిక నేతలను బుజ్జగిస్తోంది. నియోజకవర్గాలవారీగా బలమైన అభ్యర్థుల గుర్తింపు, అసమ్మతి నేతలకు బుజ్జగింపు కార్యక్రమాల్లో ముఖ్యనేతలు నిమగ్నమయ్యారు. వచ్చే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వస్తామని, మున్ముందు మరిన్ని పదవులు, అవకాశాలుంటాయని వారు చెప్పినట్లు తెలుస్తోంది. భాజపాకు చెందిన మాజీ ఎంపీని కాంగ్రెస్‌లో చేర్చుకుని.. రాజేంద్రనగర్ నుంచి పోటీ చేయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.

## రాజ్‌భవన్, ప్రగతిభవన్‌ల మధ్య పెరిగిన అంతరం

(మొదటిపేజీ తరువాయి)

సాగడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఆర్టికల్ 171 (5) ప్రకారం వారికి అర్హతలు సరిపోవని ఆమె పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి గవర్నర్ వారం క్రితం పంపిన సమాచారం. దీంతో, నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీల నియామకం మరోసారి వివాదాస్పదమైంది. గతంలో కౌశిక్ రెడ్డి నియామక ప్రతిపాదనను కూడా గవర్నర్ తిరస్కరించిన విషయం తెలిసిందే. బిఆర్ఎస్ నేతలు కుర్రా సత్యనారాయణ, దాసోజు శ్రవణ్‌లను గవర్నర్ కోటా కింద శాసనమండలికి నామినేట్ చేయాలని ఈ ఏడాది జులై 31న మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. ఈ మేరకు రాజ్‌భవన్‌కు ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. వీటిని పరిశీలించిన గవర్నర్... వీద్దరికీ తగిన అర్హతలు లేవంటూ, వారిని నామినేట్ చేయడం తగదంటూ సిఎంకు, సిఎస్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. 'అర్హతలు ఉన్న ఎంతోమంది ప్రముఖులు రాష్ట్రంలో ఉన్నారు. వారిని పరిగణనలోకి తీసుకోకుండా రాజకీయాలతో సంబంధం ఉన్న వారి పేర్లు సిఫార్సు చేయడం సరైంది కాదు. ఇలా చేస్తే ఆయా రంగాల్లో ప్రత్యేక పరిజ్ఞానం, అనుభవం ఉన్న వారికి గుర్తింపు లభించదు. సరైన వ్యక్తులకు అవకాశాలు నిరాకరించినట్లవుతుంది. ఎమ్మెల్సీలుగా ఎవరిని నామినేట్ చేయకూడదో ప్రజాప్రాతినిధ్య చట్టంలో స్పష్టంగా ఉంది. మంత్రివర్గ సిఫార్సులో అన్ని అంశాలనూ జత చేయలేదు' అని గవర్నర్ ఆ లేఖలో పేర్కొన్నారు. గవర్నర్ నిర్ణయంపై మంత్రులు, బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా స్పందించారు. ఎదురుదాడికి దిగారు. రాజ్‌భవన్‌ను రాజకీయ అడ్డాగా మార్చి గవర్నర్ రాజకీయాలు చేస్తున్నారని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి విమర్శించారు. ఒక రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలిగా ఉన్న మీరు తెలంగాణకు గవర్నర్‌గా నియమించబడ లేదా? అని తమిళిసైని ఉద్దేశించి అన్నారు. గవర్నర్ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మొత్తంగా వ్యవ హారం మళ్లీ మొదటికి వచ్చింది. ఇటీవల ఆమె సచివాలయానికి రావడంతో అంతా సద్దుమణిగిందని అనుకున్నారు. కానీ దేనికదే అన్న రీతిలో వ్యవహారం సాగడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2019 సెప్టెంబరు 8న గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన తమిళిసై నాలుగేళ్ల కాలంలో ప్రభుత్వంతో పలుసార్లు విభేదించారు. కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీ సీటు దగ్గర మొదలైన వివాదం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. ప్రొటోకాల్ పరమైన అంశాలకు తోడు అనేక ప్రభుత్వ కార్యక్రమాలకు, రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలకు మొదట్లో ఆహ్వానించకపోవడం వంటి వాటిపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర శాసనసభ, మండలి ఏకగ్రీవ ఆమోదం అనంతరం ప్రభుత్వం నుంచి వచ్చిన అధికశాతం బిల్లులను పెండింగులో పెట్టారు. కొన్నింటిని తిరస్కరించగా.. మరికొన్ని తిప్పిపంపారు. ఇంకొన్ని రాష్ట్రపతికి పంపారు. విశ్వవిద్యాలయాల్లో ఖాళీల భర్తీతో పాటు.. కీలకమైన బిల్లులు కావడంతో.. ఇటీవల శాసనసభలో రెండో దఫా తీర్మానం చేసి పంపినవి సైతం పెండింగులోనే ఉన్నాయి. కీలకమైన ఆర్టీసీ బిల్లును గవర్నర్ కొన్ని రోజులు పెండింగులో పెట్టడంతో కార్మికులు ఆందోళనకు దిగి.. రాజ్‌భవన్ ముట్టడికి యత్నించారు. ఈ నేపథ్యంలో గవర్నర్ ఈ బిల్లును ఆమోదించారు. విభేదాలు, వివాదాల నేపథ్యంలో మంత్రిగా పట్నం మహేందర్‌రెడ్డి ప్రమాణస్వీకారం రోజున సీఎం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో సమావేశమై రాష్ట్ర సచివాలయంలో దేవాలయం, మసీదు, చర్చిల ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. గవర్నర్, సీఎం కేసీఆర్‌ల సమక్షంలోనే ప్రార్థనామందిరాల ప్రారంభోత్సవం జరిగింది. ఆ తర్వాత సీఎం స్వయంగా గవర్నర్‌ను తీసుకొని వెళ్లి సచివాలయాన్ని చూపించారు. దీంతో ప్రగతిభవన్, రాజ్‌భవన్ చేరువయ్యాయనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కానీ, తాజాగా మంత్రి మండలి సిఫార్సు చేసిన అభ్యర్థిత్వాలను తిరస్క రించడంతో సయోధ్య ప్రశ్నార్థకంగా మారింది.

## నాయకుల తీరుపై రాహుల్ ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్రాల్లో గెలుపుపై ఉన్న నమ్మకం తెలంగాణలో ఎందుకు లేదనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. రాష్ట్రంలో పార్టీ నాయకత్వం, బలంపై ఆయనకు స్పష్టత ఉన్నదని అంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్‌లో సమర్థవంతమైన నాయకత్వం లేకపోవడం ఆయన వ్యాఖ్యలకు ప్రధాన కారణం కావొచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. సీనియర్ల కుమ్ములాటలు, కులాల కుంపట్లు, నేతల మధ్య ఐక్యత లేకపోవడం, ప్రజలు కాంగ్రెస్‌ను పెద్దగా నమ్మక పోవడం వంటి అంశాలను బేరీజు వేసుకున్నాకే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని భావిస్తున్నారు. రాహుల్ వ్యాఖ్యలతో రాష్ట్రంలో ఎన్నికల పోరుకు ముందే కాంగ్రెస్ కాడి పాడేసిందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. రాహుల్‌గాంధీ తెలం గాణలో కాంగ్రెస్ గెలుపుపై నమ్మకం లేని విధంగా మాట్లాడటం యాదృశ్చికంగా ఏమీ జరగలేదని, ఆయన అన్ని అంశాలను బేరీజు వేసుకునే ఆ వ్యాఖ్యలు చేశారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల్లో బీఆర్ఎస్ పట్ల, ముఖ్యమంత్రి కేసీఆర్ పట్ల అత్యధిక విశ్వసనీయత ఉండటం కూడా ఆయన వ్యాఖ్యలకు కారణం కావొచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# చట్టాలు ఎవరికి చుట్టమో ప్రజలకు తెలుసు !

దేశంలో అనేక ఏళ్లతరబడి కేసులు తేలడం లేదు. ఎందుకు తేలడం లేదో పాలకులు గానీ, న్యాయస్థానాలు కాని చెప్పడం లేదు. కేసుల విషయంలో ఏళ్లతరబడి వేచి చూసే కేసులు కోకొల్లలు. సామాన్యులకు సంబంధించిన కేసులు ఏళ్లతరబడి మూలుగుతున్నాయి. ఇకపోతే ఇచ్చిన తీర్పులు కూడా అమలు చేయడంలో పాలకులు కుట్రపూరతిత విధానాలు అమలు చేస్తున్నారు. తమకు ఇష్టం లేని తీర్పులను అమలు చేయడం లేదు. దీనిపై కోర్టులు కూడా నిలదీయలేక పోతున్నాయి. మరోవైపు అధికారంలో ఉన్నవారు.. లేదా లేక తమ ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న పార్టీల నాయకులపై తమ చేతుల్లో ఉన్న నిఘా సంస్థల ద్వారా కేసులు పెట్టడం కూడా గతంలో చూశాం...ఇప్పుడూ చూస్తున్నాం..ఇకముందు కూడా చూస్తాం.. అయితే కేంద్రంలోని బిజెపి సర్కారు పాలనలో ఇది మరింత తీవ్రంగా వుందన్న విమర్శలు ఉన్నాయి. నిఘా సంస్థలను, దర్యాప్తు సంస్థలను బిజెపి దుర్వినియోగం చేస్తోందని విమర్శలు వెల్లువెత్తు న్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రాల్లో ఉన్న పాలకులు కూడా తమ చెప్పు చేతల్లో ఉన్న దర్యాప్తు సంస్థలను కూడా దుర్వినియోగం చేయడం చూస్తూనే ఉన్నాం. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి లొంగిపోతే ఫర్వాలేదు. కాని ఏమాత్రం వ్యతిరేకంగా వున్నా వారిపై ఇ.డి, సిబిఐ, ఐ.టి...ఇలా ఎన్నో దాడులు తప్పడం లేదని స్వయానా ఆయా రాష్ట్రాల పార్టీలు, ప్రతిపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నాయి. నయా ఉదారవాద విధానాలు వచ్చాక రాజకీయ నాయకులు, పెట్టుబడిదారుల మధ్య విడదీయరాని బంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ప్రత్యర్థులను వేటాడడానికి, లొంగదీసుకోవడానికీ పాలకులు దర్యాప్తు సంస్థలను యథేచ్ఛగా వాడుకుంటు న్నారు. ఏది ఏమైనా ఏ కేసులూ దాదాపు నిలబడడం లేదు. లాలూ యాదవ్ కేసునే తీసుకుంటే ఏళ్ల తరబడి దర్యాప్తులు సాగుతున్నాయి. అసలు కేసులే ఏళ్ల తరబడి నడుస్తుంటాయి. తీర్పులు వచ్చే నాటికి పరిస్థితి పూర్తిగా మారిపోతుంది. అదే సమయంలో వాటిపై ప్రజల ఆసక్తి కూడా తగ్గిపోతుంది. పాలక పార్టీల కోరిక, ప్రయత్నం కూడా అదేకావడం మనం గమనించవచ్చు. ఈ క్రమంలో చట్టాల గురించి, న్యాయస్థా నాల గురించి మధ్యతరగతి, ఉన్నత వర్గాలలో పెద్ద చర్చే జరుగుతుంటుంది. తప్పు చేసిన వాడు ఎన్నటికీ తప్పించుకోలేడని, చట్టం ముందు అందరూ సమానులేనని, కింది కోర్టులో కాకపోతే పైకోర్టులో తప్పక న్యాయం జరుగుతుందని అంతా భావించి సరిపుచ్చుకుంటున్నారు. న్యాయస్థానాలు స్వతంత్రంగా వ్యవహరిస్తుంటాయని, రాజకీయ ప్రలోభాలకు లోనుకావని... ఇలా అనేక వాదనలు ముందుకు వస్తున్నాయే తప్ప అసలు ఏం జరుగుతుందో తప్ప ఎవ్వరికీ అంతు చిక్కడం లేదు. దేశంలో ఇప్పటికీ ఓ వందమంది ప్రముఖులు- న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, పత్రికా విలేకరులు, సాంఘిక మాధ్యమంలో ప్రముఖులు, కార్మిక నాయకులు, విద్యార్థి నాయకులు, కవులు, రచయితలు, కళాకారులు వంటి వారు-ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్నారు. 90 శాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబా, ప్రముఖ న్యాయవాది సుధా భరద్వాజ్, కవి రచయిత వరవర రావు, విద్యావేత్త స్వయానా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మనవడు ఆనంద్ తెల్తుంబ్డే, రోనా విల్సన్, గౌతమ్ నవలఖ, సాగర్ గోర్కే, మీరన్ హైదర్ వంటి వారి మీద పెట్టిన కేసులు చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ప్రభుత్వాలను కూలదోసేవారుగా, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నుకో బడ్డ ప్రభుత్వాలను తుపాకీతో స్వాధీనం చేసుకుంటారని వారిపై ప్రధాన అభియోగం మోపారు. రాజద్రోహం కేసులను ఆపాదించారు. రాజకీయ నాయకుల మీద పెట్టిన అభియోగాలు వేలకోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని కేసులు పెడుతున్నారు. కానీ అణగారిన, దళిత, గిరిజన, మైనారిటీ, మహిళల గురించి మాట్లాడే వాళ్లు, రాసేవాళ్లు కనిపించరు. ఇదంతా ఒక ఎత్తయితే అన్యాయంగా కేసుల్లో ఇరికించి జైళ్లకు తోసేసిన వారు వేలాదిమంది ఉన్నారు. వారికి విచారణ, బెయిల్ లాంటివి దక్కడం లేదు. వారిగురించి ప్రస్తావించే పాలకులు కానరారు. వారికి జరుగుతన్న అన్యాయాన్ని ప్రశ్నించేదెవర్నదే ప్రశ్న. ఇదంతా ఎందుకంటే తాజాగా చంద్రబాబుపై కేసు గురించి చర్చించడానికి ముందు ఈ అంశాలను చర్చించడానికే. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో వున్నారు. గత కొద్ది నెలల క్రితం తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ, అంతకుముందు ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా కూడా జైలుకు వెళ్లారు. తెలంగాణలో ముఖ్యమంత్రి కుమార్తె, ఎమ్మెల్సీ కవిత విషయంలోనూ అరెస్టుపై హైడ్రామా నడుస్తోంది. నిజానికి ఇటువంటి రాజకీయ కక్షలు, కేసులు పెట్టుకోవడం, కోర్టుల చుట్టూ తిప్పడం, మన దేశానికి, రాష్ట్రానికి కొత్తేమీ కాదు. అధికారంలో ఉన్న పార్టీలు ప్రతిపక్షాలలో ఉన్న ప్రముఖ నాయకుల మీద కేసులు పెట్టడం, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వారు రాష్ట్రాల్లో ఉన్న నేతలపైనా కేసులు మామూలయి పోయాయి.

ఇలా తలా తోకలేని కేసులు పెట్టడం, ఏళ్ల తరబడి బెయిల్ ఇవ్వకుండా, అసలు విచారణెలి లేకుండా జైల్లో దుర్భరమైన పరిస్థితులకు వారి జీవితాలకు బలి చేయడం సాధారణ వ్యవహారంగా మారింది. ఇదంతా చూస్తుంటే ఆర్థిక నేరగాళ్లకు, అం దులో వారు పాలక వర్గాలకు చెందినవారైతే ..పరిస్థితి వేరుగా ఉంటోం ది.ఈ చట్టం ఎవరికీ చుట్టం కాదనేది ఒక నానుడి మాత్రమే. పాలక పార్టీలు తిట్టుకోవడానికి ఉపయోగ పడే నినాదం మాత్రమే. చట్టం లేక రాజ్యం పాలకవర్గానికి కచ్చితంగా చుట్టమేనని దేశంలో జరుగుతున్న పై వివరాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. చట్టాలను నిక్కచ్చిగా అమలు చేయ గలగాలి. చట్టం ఎవరికీ చుట్టం కాదన్న నినాదం నిజం కావాలి. అప్పుడే భారతీయ చట్టాలపై నమ్మకం కలుగుతుంది.

# భారతీయ పునరుజ్జీవన ఉద్యమ పితామహుడు రామ్మోహన్ రాయ్

## సెప్టెంబర్ 27... రాజా రామ్మోహన్ రాయ్ వర్ధంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

రామ్మోహన్ రాయ్, హిందూ పూజారుల అధికారాన్ని ధిక్కరించి, ఆ కాలములో సాధారణమైన బహు భార్యత్వం నేరమని జనులకు నచ్చ చెప్పారు.

రాజా రామ్మోహన్ రాయ్ ఆధునిక భారత పితామహుడు, పయనీర్ ఆఫ్ ఇండియా జర్నలిజం, బెంగాల్ సాంస్కృతిక పునరుజ్జీవన పితామహుడు, ఆధునిక భారత నిర్మాత. రామ్మోహన్ రాయ్ (మే 22, 1772 -సెప్టెంబరు 27, 1833) భారత దేశంలో మొదటి సామాజిక, మత సంస్కరణ ఉద్యమాలను ప్రారంభించారు. ఆయన విశేష ప్రభావం రాజకీయ, ప్రభుత్వ నిర్వహణ, విద్యా రంగాలలోనే కాకుండా హిందూమతం పైన కూడా కనపడుతుంది.

ఉపనిషత్తుల్లోని నిరాకార తత్వాన్ని అంగీకరించి, మనవ సమాజంలో ఐక్యతను ఆకాంక్షించారు. అస్పృశ్యత, కులజాడ్యంపై చైతన్యం కలిగించారు. బ్రిటీష్ ప్రభుత్వం ద్వారా సతీసహ గమనాన్ని నిషేధించారు. వితంతు పునర్వివాహం, మహిళలకు ఆస్తి హక్కుల కోసం అతను పోరాడారు. అందరికీ విద్య ముఖ్యంగా స్త్రీ విద్య వల్ల దేశం పురోగతి మారుతుందని నమ్మారు. బాల్య వివాహ రద్దు చట్టం తెచ్చారు. వితంతు పునర్వివాహాలు కోసం కృషి చేశారు, స్త్రీ పురుషులకు సమాన హక్కులు కోసం గట్టిగా పోరాడారు. ముఖ్యంగా ఆంగ్ల విద్యకు అనుకూలంగా ఉండి, దేశంలో ఆంగ్ల విద్యావిధానానికి జన్మించారు. ఆయన తండ్రి రమాకాంత్ వైష్ణవుడు, కాగా తల్లి తరిణి శాక్త మతానికి చెందింది. రామ్మోహన్ బెంగాలీ, పర్షియన్, అరబిక్, సంస్కృత భాషలను పదిహేనో యేడు వరకు అభ్యసించారు. యుక్తవయస్సులో కుటుంబ ఆచారాలతో సంతృప్తి పొందక, యాత్రలు సాగించడం మొదలు పెట్టారు. రామ్మోహన్ రాయ్ 1803 నుంచి 1814 వరకు బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీలో, ఇంగ్లీష్ కోర్టులో బ్రాహ్మణ పండితులుగా పనిచేశారు. అదే సమయంలో గ్రీకు, లాటిన్ భాషలను నేర్చుకోవడం ప్రారంభించారు. 1803 నుంచి 1815 వరకు రాయ్ ముషీరాబాద్ లోని అప్పిలేట్ కోర్టులో రిజిస్టర్ థామస్ వుడ్రాఫ్ కు మున్షి గా పని చేశారు. ఈ పదవికి రాజీనామా చేసిన తర్వాత ఈస్ట్



ఇండియా కంపెనీ లో కలెక్టర్ జాన్ డిగీబ్ కోసం పని చేశారు.

1828 లో ఇంగ్లాండుకు వెళ్ళక ముందు ద్వారకా నాథ టాగూర్తో కలసి బ్రహ్మసమాజ్ ను స్థాపించారు. బ్రహ్మసమాజ్ ఒక ముఖ్యమైన ఆధ్యాత్మిక, మత సంస్కరణ సాంస్కృతిక పునరుజ్జీవనంలో ఒక ముఖ్యుడిగా గుర్తించ బడ్డారు.తాము సంకల్పించిన సామాజిక, న్యాయ, మతపరమైన ఉద్యమాలలో రాయ్ మానవత్వాన్నే ప్రధానంగా తీసుకొన్నారు. ప్రజలకు తన ఉద్దేశం సమాజంలో ఉన్న మంచి సంప్రదాయాలను నిర్మూలించడం కాదని, కేవలం వాటిపై సంవత్సరాల పాటు నిరాదరణ వలన పేరుకు పోయిన కుళ్ళును తుడిచి వెయ్యడం అని చూపించుటకు కష్టపడ్డారు. ఉపనిషత్తులను, సూత్రాలను చదివారు. విగ్రహారాధనను ఖండించారు. ఆఖండానందాన్ని పొందుటకు, అధ్యాత్మిక చింతన, భగవంతుని ధ్యానం ఉన్నత మార్గాలని ప్రతిపాదించారు. అచార సంబంధమైన సంస్కృత విద్య కంటే ఇంగ్లీషు విద్య మంచిదని భావించి, సంస్కృత పాఠశాలలకు ప్రభుత్వ నిధులను వ్యతిరేకించాడు.

1822 లో ఇంగ్లీషు పాఠశాలను ప్రారంభించారు. రాయ్ 1831లో మొగల్ సామ్రాజ్య రాయబారిగా ఇంగ్లాండ్ ను దర్శించాడు. 1833 సెప్టెంబరు 27న మెదడు వాపు వ్యాధితో బ్రిస్టల్ మరణించారు. రాజా రామ్మోహన్ రాయ్ విదేశాల్లో మరణించిన మొదటి వ్యక్తి.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించునున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు..

-ఎడిటర్

# తెలుగు మాట్లాడడం తప్పా?




సమీర్ ఆటో దిగి ఇంట్లో కొచ్చాడు. సుష్మ ఎదురెళ్ళి రారా 'కన్నా' అంటూ ఇంట్లోకి తీసుకొని వచ్చింది. "నీకోసం పాలు కలిపి ఉంచాను. పాలు తాగుతావా లేదా టిఫిన్ ఏదైనా పెట్టనా" వాడి బ్యాగు తీస్కెళ్ళి హాల్లో పెట్టి సుష్మ అడిగింది. "అమ్మా! ఇలా తెలుగులో మాట్లాడకూడదు. నీకు ఫైన్ వేస్తాను. రోజు నువ్వు ఇలా మాట్లాడకు" సీరియస్ గా మొహం పెట్టుకుని చెప్పాడు సమీర్ . అబ్బో పిల్లాడిని ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వేయటం మంచిదయింది రోజూ ఇంగ్లీషులోనే మాట్లాడిస్తున్నారు కాబోలు' అని సుష్మ మనసులో అనుకుని తెగ సంతోషపడి పోయింది.కన్నా ! "యూ వాంట్ మిల్క్? అని సుష్మ సంబరంగా అడిగింది సమీర్‌ను. నువ్వు ఇంగ్లీషు మీడియం స్కూల్లో చెరినా అమ్మా అని పిలుస్తావేం. మమ్మీ అని పిలవాలని చెప్పాను కదా" అన్నది సుష్మ . అమ్మా! నేను మమ్మీ అని పిలవను. నేను అమ్మా అన్ని పిలుస్తాను. అంతే అన్నాడు సమీర్ స్థిరంగా. సుష్మ ఆ విషయం వదిలేసి "ఇందాక ఏదో ఫైన్ అన్నావ్ అదేమిటి కన్నా అనడిగింది. అదీ ! తెలుగులో మాట్లాడితే అన్నావు ఫైన్ వేస్తారు. స్కూల్లో తెలుగులో మాట్లాడకూడదు" చిరాగ్గా చెప్పాడు సమీర్.అంతలో సమీర్ వాళ్ళ నాన్న శ్రీనివాస్ స్కూటర్ దిగి లోపలికి వచ్చాడు. "నాన్నా! అంటూ పరిగెత్తి సమీర్ వాళ్ళ నాన్నను చుట్టుకున్నాడు". సుష్మ "ఏమండీ. స్కూల్లో తెలుగు మాట్లాడనివ్వడం లేదండీ. తెలుగులో మాట్లాడితే ఫైన్ వేస్తున్నారు. ఇక మనబ్బాయికి అంతా ఇంగ్లీషె వస్తుంది. మొహమంతా విప్పార్చుకుని చెప్పింది. మధ్యలో సమీర్ నాన్న పక్కకు చేరి "నాన్నా! తెలుగులో మాట్లాడితే తప్పా! మరి మీరు కూడా తెలుగులోనే మాట్లాడుతున్నారుగా మన పక్కింటి ఆంటీ వాళ్మూ తెలుగే మాట్లాడతారు కదా! ఆటో డ్రైవరు, చాక్లెట్ల షాపు అతను, కూరగాయలు అమ్మే అతను అందరూ తెలుగే మాట్లాడు తున్నారు. మరి మా స్కూల్లో మాత్రం తెలుగు మాట్లాడితోనే ఎందుకు తప్పు నాన్నా? అమాయకంగా అడిగాడు. శ్రీనివాస్ కు విషయం అర్థమయింది. స్కూల్లో ఇంగ్లీషులోనే మాట్లాడాలి అనే పాజిటివ్ గా చెప్పాలి. గానీ తెలుగులో మాట్లాడకూడదు. తెలుగులో మాట్లాడితే ఫైన్ వేస్తాం అని చెప్పేసరికి పిల్లలు దొంగతనం చేయటం, అబద్ధం చెప్పటం వంటి చెడు పనులు అనుకుంటున్నారు. స్కూల్లో పిల్లలకు ఇంగ్లీషులో మాట్లాడటం అలవాటు చెయ్యాలనుకున్నపుడు " ఇంగ్లిషులో మాట్లాడితే చాక్లెట్ ఇస్తాను " అని చెప్పి ఉంటే బాగుండేది. ఇంగ్లీషు నేర్చుకోవడం కోసం తెలుగును అవమానించాల్సిన పనిలేదు. పిల్లల మెదళ్ళలో తెలుగు మాట్లాడటం తప్పు అనే భావాన్ని నాటుతున్నారు. అది కాదు కదా చెప్పవలసింది. ఇంగ్లీషును అదనంగా నేర్చుకుంటే వచ్చే ఉపయోగాలు చెప్పాలి. ఏదో ఒక వంక పెట్టి ఫైన్లు వసూలు చేస్తారు. అలా కాకుండా ఇంగ్లీషులో బాగా మాట్లాడితే లేదా నేర్చుకుంటే గిఫ్ట్ లు ఇస్తాం. మార్కులు కలుపుతాం అని ఇంట్రెస్ట్ పెంచే విధంగా ప్రయత్నించవచ్చు కదా! "ఏదో విధంగా పిల్లల మెదళ్ళను కలుషితం చెయ్యటం తప్పు ఇంకేమీ చెయరు ఏం చేస్తాం మనమే చెప్పుకోవాలి పిల్లలకు" అని మనసులో ఆలోచించుకుంటూ ఉన్నాడు శ్రీనివాస్ ఏంటి నాన్నా ! ఏమీ చెప్పలేదు. తెలుగు మాట్లాడితే నేరమా? మళ్ళీ అడిగాడు సమీర్. శ్రీనివాస్ ఏం చెప్పారా దేవీ ఆలో చిస్తున్నాడు.

డా.. కందేపి రాణీప్రసాద్.

# ప్రపంచంలో ఐదో ఆర్థిక శక్తిగా భారత్

### వేగవంతంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీల భర్తీ
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్,సెప్టెంబర్26 : బషీరాబాగ్, కింగ్‌కోఠి లోని భారతీయ విద్యాభవన్, కులపతి మున్షీ సదన్" లో జరిగిన 9వ "రోజ్ గార్ మేళా" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు కిషన్ రెడ్డి. హైదరాబాద్ యూనివర్సిటీ లతో కలిపి మొత్తం 12 శాఖల్లోని వివిధ విభాగాల్లో 238 మంది అభ్యర్థులకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అపాయింట్?మెంట్ లెటర్స్ అందించారు. నేడు జరిగిన 9వ రోజ్‌గార్ మేళాతో కలుపుకుని మొత్తం ఇప్పటివరకు దేశ వ్యాప్తంగా 6లక్షలకు పైగా యువత ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు అపాయింట్‌మెంట్ లెటర్స్ పొందారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న రోజ్‌గార్ మేళాలో భాగంగా ఇవాళ అపాయింట్‌మెంట్ లెటర్లు అందుకుంటున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. మీ తల్లిదండ్రులకు కూడా మన:పూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నానని, రోజ్ గార్ మేళాలో భాగంగా కేంద్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను నరేంద్ర మోదీ ప్రభుత్వం వేగవంతంగా పూర్తి చేస్తోందన్నారు. భారతదేశం ప్రపంచంలో ఐదో ఆర్థిక శక్తిగా అవతరించిందని, కేంద్ర ప్రభుత్వం గ్రామీణ భారతదేశంలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధికి దోహదపడుతోందన్నారు. దేశ వ్యాప్తంగా 11 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడిందని, కట్టెల పొయ్యి నుంచి వచ్చే పొగ అత్యంత ప్రమాదకరమైంది. అందుకే గ్రామీణ మహిళలకు ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన కింద కోట్లాది గ్యాస్ కనెక్షన్లు అందిస్తోందన్నారు కిషన్ రెడ్డి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు, మహిళల సమస్యలు పరిష్కరిస్తోందని, హర్ ఘర్ జల్ కింద దేశంలోని కోట్లాది ఇండ్లకు పైపులైన్ ద్వారా మంచినీటిని సరఫరా చేస్తోందన్నారు. గ్రామీణం నుంచి పట్టణాల వరకు దేశ వ్యాప్తంగా 12 లక్షల ఉద్యోగాలను వేగవంతంగా పూరిస్తున్న ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిదే అని ఆయన అన్నారు. అంతేకాకుండా.. ' ప్రజలందరికీ బ్యాంకింగ్ ఫెసిలిటీస్ అందించాలనే లక్ష్యంతో ప్రధానమంత్రి జన్ ధన్ యోజన కింద 40 కోట్ల జన్ ధన్ అకౌంట్లు మహిళల పేరిట అందించాం. ఎలాంటి ష్యూరిటీ లేకుండా పేదలందరికీ బ్యాంకు ఖాతాలు ఇవ్వడం జరిగింది. దేశ వ్యాప్తంగా లక్షా 20 వేల కోట్లతో జాతీయ రహదారులను అద్భుతరీతిలో నిర్మించడం జరిగింది. ప్రపంచంలో అత్యధిక జాతీయ రహదారుల నెట్ వర్క్ ఉన్న దేశంగా భారత్ రెండో స్థానంలో ఉంది.ప్రభుత్వ ఉద్యోగాలను ప్రోత్సహిస్తూ.. విజన్ తో దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేస్తున్నారు. ప్రతినెలా ప్రభుత్వ శాఖల్లో ఖాళీలను పూర్తి చేసే ప్రక్రియ కొనసాగుతుంది. మొత్తం 12 లక్షల ఉద్యోగాలు పూర్తయ్యే వరకు నిరంతరంగా కొనసాగుతుంది. దేశంలో ఇప్పటివరకు 6 లక్షల ఉద్యోగ అభ్యర్థులకు ప్రధాని నరేంద్ర మోదీ గారితో జాబ్ అపాయింట్ మెంట్ లెటర్స్ అందాయి. కానీ తెలంగాణ లో మాత్రం 17 సార్లు నోటిఫికేషన్ పరీక్షలు రాద్దయయిసులభమైన, నిష్పాక్షిక మరియు పారదర్శక ఎంపిక ప్రక్రియ జరుగుతోంది. ఆన్ లైన్ సిస్టమ్ ద్వారా ఖాళీలు మరియు నియామక ప్రక్రియపై నిరంతర పర్యవేక్షణ. రోజ్ గార్ మేళాతో దేశ ప్రజలకు సేవ చేసే కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేస్తోంది. చంద్రుడి దక్షిణ ధ్రువంపై చంద్రయాన్-3 ల్యాండ్? చేసి జాబిల్లిపై భారత్ జెండా ఎగురవేసుకున్నాం. ఏ దేశానికి సాధ్యం కానిది భారత్ చేసి చూపింది. ప్రధాని మోదీ గారి నాయకత్వంలో భారత్ వేదికగా జరిగిన జీ-20 సదస్సుతో ప్రపంచ దేశాలకు మార్గనిర్దేశనం చేయడం జరిగింది. భారత్‌లోని సాంస్కృతిక, చారిత్రక వైభవాన్ని చాటిచెప్పాం. రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధంలో చిక్కుకున్న 25,000 మంది భారతీయ విద్యార్థులను సురక్షితంగా వెనక్కి రప్పించిన ఘనత ప్రధానమంత్రి నరేంద్ర మోదీకే దక్కుతుంది. కరోనా ఆపత్కాలంలో ఎన్-95 మాస్కుల నుంచి మొదలు వెంటిలేటర్ల వరకు స్వయంగా భారత్ లో తయారు చేసుకున్నాం. సొంతంగా వ్యాక్సిన్ చేసుకుని దేశ ప్రజల ప్రాణాలు కాపడిన ఘనత నరేంద్ర మోదీ ప్రభుత్వానిది. దేశంలో పేదరికం నుంచి బయటపడి, అవినీతి, కుటుంబ రాజకీయాల నుంచి కాపాడటమే ఉద్దేశం. పుట్టిన నాటి నుంచి చేయూతనందిస్తూ ఉన్నతంగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులను ప్రతి ఒక్కరు గౌరవించుకోవాలి. జన్మనిచ్చిన తల్లిదండ్రులను, జన్మించిన గ్రామాన్ని, భాషను ఎప్పటికీ మర్చిపోవద్దు. భారత్ లో ప్రతిరోజు మదర్స్ డే.. ప్రతి రోజు తల్లిదండ్రులను గౌరవించుకోవడమే.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ పాలన

### కెసిఆర్ నాయకత్వంతో మారిన ముఖచిత్రం
### అభివృద్ధి నమూనాలు కోకొల్లులగా అమలు
### మళ్లీ కెసిఆర్ నాయకత్వాన్ని బలపరచాలి
### ఐడిసి ఛైర్మన్ వేణుగోపాలాచారి పిలుపు



హైదరాబాద్,సెప్టెంబర్26 : సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నదని మాజీ కేంద్రమంత్రి,ఐడిసి ఛైర్మన్ డాక్టర్ ఎస్. వేణుగోపాలాచారి అన్నారు. పేదల మేలు కోసం రాష్ట్ర సర్కారు అమ లు చేస్తున్న పథకాలకు మెచ్చే వివిధ పార్టీల నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో పథకాల అమలు, అభివృద్ధి బ్రహ్మాండంగా జరుగుతున్నది చెప్పారు. ప్రజల్లో ఉన్న పాపులారిటీకి ఇది కూడా ఓ నిదర్శనమని అన్నారు. ఇంకా భారీగా వలసలు కొనసాగుతాయన్నారు. పార్టీ అభివృద్ధి కోసం రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ మన రాష్ట్రాన్ని ఏండ్లకేండ్లు పాలించినా.. చేసిందేమీ లేదన్నారు. ఇప్పుడు అమలవుతున్న పథకాలు ప్రజలకు అందించాలన్న ఆలోచన గతంలో కనీసంగా కూడా వారికి రాలేదు. ఒక్క రంగాన్ని అయినా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. ఎటు చూసినా అస్తవ్యస్తమే. ప్రజలకు అన్నీ అవస్థలే. ఇప్పుడేమో ఎన్నికలు వస్తున్నాయని గ్యారెంటీలంటూ నమ్మిస్తున్నారని అన్నారు. వారి పాలనలో ఉన్నప్పుడు అభివృద్ధి, సంక్షేమం చేతగానోళ్లు.. ఇప్పుడు చేస్తరా..అన్నది మీరే ఆలోచించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తొమ్మిదేండ్లలోనే రాష్ట్రాన్ని గొప్పగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్ నాయక్వతం కావాలా.. 50 ఏండ్లు అధికారంలో ఉండి కరెంటు ఇవ్వక, నీళ్లు ఇవ్వక, కనీసం యూరియా ఇవ్వక వ్యవసాయాన్ని పట్టించుకోని ప్రభుత్వం కావాలా.. ఆలోచించుకోవాలని రైతులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయ్యాక రాష్ట్రంలో ప్రతి ఇంట్లో సంక్షేమ పథకం అమలవుతుందని, సంక్షేమానికి కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ సర్కారు నిలుస్తున్నదని కొనియాడారు. తెలంగాణ సాధించుకున్న పదేండ్లలోనే మార్పు ఏర్పడిందన్నారు. ఇప్పుడు అమలవుతున్న పథకాలు గత పాలకులు ఎప్పుడూ కూడా ప్రజలకు అందించాలన్న ఆలోచన చేయలేదన్నారు. కనీసం ఒక్క రంగాన్ని అయినా అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని మండిపడ్డారు. తెలంగాణ రాకపోతే 24 గంటల కరెంటు వచ్చేదా..? ఒకసారి ఆలోచించాలని సూచించారు. కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ మాట్లాడుతున్నారని, కేవలం మూడు గంటలు సరిపోతుందని ఎద్దేవా చేశాడని గుర్తుచేశారు. నిజంగా రైతులకు మూడు గంటల కరెంటు సరిపోతుందా. అన్నది నిలదీయాలని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మనకు అదేగతి పడుతుందన్నారు. కాంగ్రెస్ హాయంలో ప్రభుత్వ దవాఖానాల్లో రోగి చేరితే ఇంటికి వచ్చే పరిస్థితులు లేకపోలేదన్నారు. ఇవ్వాల ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించి కార్పోరేట్ దవాఖానలకు దీటుగా తీర్చిదిద్దారని, మెరుగైన వైద్యం అందుతున్నదన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గ్రామాలు పల్లె ప్రకృతి, వైకుంఠధామాలు, ఇంటింటికీ మంచినీళ్లు, సీసీ రోడ్లు లాంటి సౌకర్యాలతో అంచలంచెలుగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. మళ్లీ బీఆర్ ప్రభుత్వం ఏర్పాటైతే మరిన్ని సౌకర్యాలు వస్తాయన్నారు. ఎన్నికలు తొందరలోనే ఉన్నాయని, బీఆర్‌ఎస్ అంతా ఓటేసి మళ్లీ గెలిపించుకోవాలని సూచించారు. మళ్లీ అధికారంలోకి వస్తే మరింత ప్రగతి సాధ్యమవుతుందని చెప్పారు. సంక్షేమ పథకాలు పొందుతున్న ప్రతి మహిళ మద్దతుగా ఉండాలని సూచించారు. ఎన్నో పార్టీలు ఈ రాష్ట్రాన్ని 60 ఏండ్లపాటు పాలించాయని, కానీ ఇంకా ఇల్లు, భూమి లేకుండా ప్రజలు ఉన్నారంటే దానికి ప్రధాన కారణం ఎవరో ప్రజలు గ్రహించాలన్నారు. తెలంగాణ ఏర్పాటు అయ్యాక పల్లెలు, పట్టణాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి చేయని గ్రామం, సంక్షేమ ఫలాలు అందని ఇల్లు లేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రంలో సబ్బండవర్గాలకు మేలు జరుగుతున్నదని పేర్కొన్నారు. ఎంతో మంది నిరుపేదలకు ఇల్లు కట్టించి ఇచ్చారన్నారు. గత పాలకులు నిరుపేదలకు ఇల్లు కట్టిస్తామని చెప్పి, డబ్బులు తీసుకొని మోసం చేశారన్నారు. ఇప్పుడు సొంత స్థలం ఉన్న వారు ఇల్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి పథకం కింద రూ.3లక్షలు ఇస్తున్నారని చెప్పారు. ఇంకా పేదింటి ఆడబిడ్డ పెళ్లి చేయడానికి కల్యాణ లక్ష్మి పథకంతో భరోసా కల్పిస్తున్నారని వివరించారు. ప్రజలంతా ఆలోచించి కెసిఆర్‌కు మద్దతుగా నిలవాలని వేణుగోపాలాచారి పిలుపునిచ్చారు.

# మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం




**కోరుట్ల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** తెలంగాణ కోరుట్ల పట్టణంలోని మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రోత్సవాలలో భాగంగా మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అర్చకులు బ్రహ్మన్న గారి శంకర్ శర్మ వైదిక నిర్వహణలో వినాయక మండపం వద్ద మహిళలచే కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం తీర్థ ప్రసాద వితరణ చేశారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం కోరుట్ల ఆర్డిఓ రాజేశ్వర్ తాసిల్దార్ ఇట్యాల కిషన్, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీద పవన్ పూజా కార్యక్రమం నిర్వహించి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. మన ప్రెస్ క్లబ్ గణనాథుని మండపం వద్ద పూజా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుంకుమ పూజ మహా అన్నదాన కార్యక్రమానికి భరోసా పట్టణ అధ్యక్షులు అన్నం అనిల్, భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు సురభి నవీన్ కుమార్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థి నిశాంత్ కార్తికేయ, 22వ వార్డ్ కౌన్సిలర్ మాడవేణి నరేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ట్రస్మా అధ్యక్షులు చౌకి రమేష్ వైద్యులు డాక్టర్ అనురాధ వేణుగోపాల్ తదితర పట్టణ ప్రముఖులు హాజరై పూజా కార్యక్రమాలు పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ పాత్రికేయులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొనగా సీనియర్ పాత్రికేయులు కోరుట్ల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్, మన ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు ఉరుమడ్ల శ్రీనివాస్, అధ్యక్షులు చిలివేరి లక్ష్మీరాజం, కార్యదర్శి, ఆల్లే రాము, కోశాధికారి పెడిమల్ల రాజు, ఉపాధ్యక్షులు మీర్జాముక్రం బేగ్, పాత్రికేయులు దాసరి రమేష్, గిన్నెల శ్రీకాంత్ పాతర్ల నరేష్, చిట్యాల గంగాధర్ కొండ్లేపు అర్జున్, సాయికృష్ణ, వనతడుపుల నాగరాజు, తుమ్మల శేఖర్, ద్యావన పెల్లి సాయి కుమార్, నీలగిరి ప్రవీణ్ రావ్, సైదు గంగాధర్, దయ మదన్, మచ్చ రాఘవేంద్ర, అల్లం రాజేష్ తదితరులు ఉన్నారు.

## శానిటేషన్ వర్కర్లందరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ చెక్ చేసుకోవాలి

**చైర్పర్సన్ ఆకుల రజిత**




**హుస్నాబాద్ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సఫాయిమిత్ర సురక్ష శివిర్ అనే కార్యక్రమాన్ని పురపాలక సంఘ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న సఫాయి మిత్రులకు హెల్త్ క్యాంప్ గోదాం గడ్డ ఏరియాలోని బస్తి దవాఖానలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘం చైర్పర్సన్ ఆకుల రజిత ప్రారంభించారు అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ, శానిటేషన్ వర్కర్లందరూ ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ చెక్ చేసుకోవాలని, ప్రతి ఒక్క కార్మికుడు పి పి ఆర్ కిట్లు ధరించుకోవాలని, గవర్నమెంట్ కు సంబంధించిన స్కీములు ఈ ఎస్ ఐ, పిఎఫ్ ఈ శ్రమ్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి వాటిని వాడుకోవాలని, పట్టణంలో పరిశుభ్రత ఎంత ముఖ్యమో మీ ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో శానిటేషన్ వర్కర్ లందరు వారి యొక్క హెల్త్ చెకప్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్పర్సన్ ఐలేని అనిత రెడ్డి, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కమిషనర్ ఎం ఆర్ రాజశేఖర్, కౌన్సిలర్ రమాదేవి, భాగ్య రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ అయుబ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ సౌమ్య, డాక్టర్ సదా కృష్ణ, సానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లమ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవికుమార్, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జనం ఏర్పాట్ల పర్యవేక్షణ



**మెట్ పల్లి సెప్టెంబర్ 25 (ప్రజామంటలు):** మెట్ పల్లి పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో గణపతి నిమర్జనం సందర్భంగా మహాలక్ష్మి ఆలయ వట్టి వాగు వద్ద మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్య నారాయణ మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేశారు. నిమజ్జన కార్యక్రమాన్ని ఇక్కడ ఏ ఆటంకం లేకుండా అన్ని గణపతులకు నిమర్జనం సౌకర్యం కల్పించాలని మున్సిపల్ చైర్మన్ ఉన్నతాధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్ లంక గంగాధర్, బంగారు కళ్ళ కిషోర్, అంగడి పురుషోత్తం, సానిటేషన్ అధికారి రత్నాకర్ మున్సిపల్ సిబ్బంది నాయకులు పాల్గొన్నారు.

## పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ



**మెట్టుపల్లి సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, సబ్బండ వర్గాల ఆత్మ గౌరవ ప్రతీక చాకలి ఐలమ్మ అని తెలంగాణ జన సమితి రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆమె జయంతి సందర్భంగా మెట్ పల్లి పాత బస్టాండ్ లోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు దొరల అరాచకాలపై ఆమె పోరాడిన స్ఫూర్తితో, ఈనాటి దొరల దోపిడీ, నియంతృత్వ పాలనపై నేటి మహిళలు, యువకులు పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నాయకులు వన్నెల శశి, రజక సంఘం నాయకులు కల్లూరి సురేష్, వన్నెల అంజయ్య, పుల్లూరి హంసయ్య, వద్నాల చిన్న లక్ష్మణ్, వన్నెల సాయిలు, పుల్లూరి బుచ్చి రాజం, పిప్పెర లక్ష్మి రాజం, పుల్లూరి తిలక్, పిప్పెర గంగరాజు, వన్నెల లక్ష్మణ్, వన్నెల శ్రీనివాస్, మైలారం లక్ష్మణ్, పిప్పెర రాజు, పుల్లూరి సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ఖో-ఖో లో లిటిల్ జీనియస్ విద్యార్థుల ప్రభంజనం




**కోరుట్ల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో స్టూడెంట్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖో -ఖో క్రీడల పోటీలలో అండర్ 14, అండర్ 17బాలుర విభాగం లో లిటిల్ జీనియస్ హై స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించారు. జిల్లా స్థాయిలో ఖో-ఖో విభాగంలో అండర్ 14విభాగం లో కే. విగ్నేష్ మరియు కే. హరీష్ మొదటి స్థానాన్ని సాధించారు వీరిలో కే. విగ్నేష్ రాష్ట్ర స్థాయిలో కూడ అర్హత సాధించాడని అలాగే జిల్లా స్థాయిలో అండర్ 17బాలుర విభాగంలో ఎం. హర్షిత్ మొదటి స్థానం పొందాడని కరస్పాండెంట్ బండి మహాదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్స్ కలకుంట్ల రాధా కృష్ణ, వినోద, కొత్త రాజు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అండగా పిఎంకే పౌండేషన్



**జమ్మికుంట సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన వడ్లకొండ మల్లయ్య గౌడ్ కుటుంబానికి పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె సుజాత ప్రభాకర్ గౌడ్ 5000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఎంకే ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్ గండి రంజిత్ గౌడ్ గిరవేన రాజయ్య తాటిగంటి వీరస్వామి గిరవేన బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట స్ఫూర్తి ఐలమ్మ

**జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్**



**జగిత్యాల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 128 వ జయంతి వేడుకలు తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ 128 జయంతి ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి ఎస్పీ పూలమాల వేసి నివాళులుర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సాయుధ పోరాట కాలంలోనే తన హక్కుల సాధన కోసం, చట్టం పరిధిలో, కోర్టుల్లో న్యాయం కోసం కొట్లాడిన గొప్ప ప్రజాస్వామికవాది చిట్యాల ఐలమ్మ అన్నారు. తెలంగాణ స్వాతంత్రోద్యమంలో మరియు నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ స్వాతంత్రోద్యమ సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యతని, వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ప్రభాకర రావు, ఏ.ఓ అమర్నాథ్ ఆర్.ఐ లు జానీమియా, వేణు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక భక్త మండలి ఆధ్వర్యంలో కుంకుమార్చన



**జగిత్యాల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** కేంద్రంలో గణేశ నవరాత్రుల్లో భాగంగా ఉదయం గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు. అనంతరం బజరంగ్ ఘనసేన వినాయక భక్త మండలి ఆధ్వర్యంలో సాముహిక గా మాతలచే భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజాకార్యక్రమాలను వేద పండితులు పాలేపు చంద్రశేఖర్ శర్మ నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేశ మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## వర్షకొండలో చాకలి ఐలమ్మ జయంతి



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** మండల పరిధిలోని వర్ష కొండ గ్రామంలో బస్టాండ్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలు జరుపుకున్న వర్ష కొండ గ్రామ రజక సంఘ యూత్ సభ్యులు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చినా కోరుట్ల నియోజకవర్గ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్ వచ్చి చాకలి ఐలమ్మ జయంతి లో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంగిలి పెల్లి లక్ష్మణ్, ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు పొన కంటి చిన్న వెంకటి, వార్డు సభ్యులు దశరథ్ గౌడ్, టిఆర్ఎస్ నాయకులు తుకారాం, శంకర్, మీర కిషన్, రాయల్ రజక యూత్ అధ్యక్షుడు మీరా పెద్ద రాజేందర్, యూత్ సభ్యులు సత్యనారాయణ, ఓరుగంటి నవీన్, మీరు రాజేందర్, అంజయ్య, గణేష్, నితిన్, పెద్ద రాజేశ్వర్, గంగాధర్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి ఫోటోకాన్ కరాటే టి.హెచ్.ఆర్. కప్ 2023 పోటీలు



**మెట్ పల్లి సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** మెట్ పల్లి సిద్దిపేటలో జపాన్ కరటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ సిద్దిపేట చీఫ్ ఆర్గనైజర్ భాగ్యరాజ్ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ స్థాయి ఫోటోకాన్ కరాటే టి.హెచ్.ఆర్. కప్ 2023 పోటీలలో పాల్గొన్న మెట్పల్లి పట్టణ కేంద్రానికి చెందిన జె.కె.ఐ షోటోకన్ కరాటే అసోసియేషన్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. 28 విద్యార్థులు పాల్గొన్నారు. పటాస్ ఫైరింగ్ విభాగంలో మొదటి స్థానంలో 10 బంగారు పథకాలు, రెండవ స్థానంలో 13 వెండి పథకాలు, మూడోస్థానంలో 9 కాంస్య పథకాలు సాధించిన కరాటే విద్యార్థులకు తెలంగాణ ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ ప్రశంసా పత్రాలు పథకాలు అందజేశారు. అనంతరం విద్యార్థుల ఉత్తమ ప్రతిభ కృషి చేసిన మండల ప్రధాన శిక్షకులు వంశీ నాయుడుని టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ భాగ్యరాజ్ ఆంజనేయులు తెలంగాణ ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్లు సన్మానించి అభినందించారు. వేరే జిల్లాలో నుంచి 1000 మంది కరటే విద్యార్థులు టోర్నమెంట్లో పాల్గొన్నారని మండల ప్రధాన శిక్షకులు వంశి నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్లు భాగ్యరాజు, ఆంజనేయులు, తెలంగాణ ప్రధాన కరటే శిక్షకులు రాపోలు సుదర్శన్, మాస్టర్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన శిక్షకులు మాస్టర్ వంశీ నాయుడు కరాటే మాస్టర్లు నవీన్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు. మెట్పల్లిలో పథకాలు సాధించిన విద్యార్థులను, మాస్టర్ వంశీ నాయుడు, నవీన్ మాస్టర్లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది. పలువురు తల్లిదండ్రులు మాస్టర్లను అభినందించారు.




**హుస్నాబాద్ నియోజకవర్గంలో అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి వాల్ రైటింగ్స్ తో కాంగ్రెస్ ప్రకటించిన సంక్షేమ పథకాలను తెలుపుతూ దూకుడుగా ప్రచారంలో ముందుకు దూసుకు వెళుతున్నాడు.**

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే సంజయ్**



**జగిత్యాల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నారని జగిత్యాల శాసన సభ్యులు డా. సంజయ్ కుమార్ అన్నారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ బి.ఎస్. లత తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పేద వర్గాల ప్రజల కోసం చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాష్ట్ర ఆవిర్భావం అనంతరం రాష్ట్రం లోని అన్ని వర్గాల శ్రేయస్సు కోసం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు పరుస్తూ అభివృధి పథం లోకి వెళ్ళడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సాయిబాబా, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి జనార్ధన్, జిల్లా పౌర సంబంధాల అధికారి యన్.భీమ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు, సీనియరౌ టిజన్ హరి అశోక్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా బిల్వార్చన కార్యక్రమం



**జగిత్యాల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** జిల్లా కేంద్రంలోని వైశ్య భవనములో గణేష నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం మాతలచే సామూహికంగా బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వహస్తాలతో బిల్వార్చన కొనసాగించారు. అర్చకులు సిరిసిల్ల భాస్కర్ శర్మ వైదిక క్రతువు నిర్వహించగా స్వామివారి అష్టోత్తరాన్ని పటిస్తూ బిల్వర్చన కొనసాగింది. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాద వితరణ తో పాటు ఆశీర్వచనము నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష మంటపాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామివారి నామస్మరణతో మండపమంతా మారుమోగింది.

## భాజపా ముఖ్య కార్యకర్తల సమావేశం



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు బట్టు జకరయ్య ఆధ్వర్యంలో బూత్ స్వసక్తి కరణ్ అభ్యస్ లో భాగంగా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ జె యన్ వెంకట్ గారు మరియు మండల ప్రత్యేకాధికారి జగిత్యాల అసెంబ్లీ మీడియా కన్వీనర్ జున్ను రాజేందర్, కోరుట్ల అసెంబ్లీ ఫూల్ టైమర్ రాజు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పని చెయడానికి దిశ నిర్దేశం చేశారు మరియు రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు స్వసక్తి కరణా అభియాన్ లో భాగంగా బూత్ అధ్యక్షులు మండల కమిటీ లను పరిశీలించారు కొన్ని మార్పులు చేశారు ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిలు ఉడుత రాజు, వై బాలు, మండల ఉపాధ్యక్షుడు పంతంగి వెంకటేష్ యాదవ్, ఇల్లెందు తిరుమల చారి, బాలెరావు రాజు కార్యదర్శిలు బాసెట్టి గణేష్, కంటం దేవన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు తీగల శ్రీధర్ రెడ్డి, యువ మోర్చ మండల అధ్యక్షులు బోడ నవీన్ రెడ్డి, ప్రదాన కార్యదర్శి పుస్తెమ్ రాజారెడ్డి, బూత్ అధ్యక్షులు బైన మల్లేష్ దాసరి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశ కార్యకర్తల డిమాండ్లను నెరవేర్చాలి



కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా

మెట్ పల్లి సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): ప్రజారోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ ఆరోగ్యవంతమైన తెలంగాణను నిర్మిస్తున్న ఆశ కార్యకర్తల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తూ పరిష్కారం చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, వెంటనే డిమాండ్లను నెరవేర్చాలని కాంగ్రెస్ మెట్ పల్లి పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దీన్ పాషా అన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పట్టణంలోని అంబేద్కర్ పరుకు ఎదుట ఆశా కార్యకర్తలు రెండో రోజు చేపట్టిన దీక్ష కార్యక్రమాన్ని మంగళవారం ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ ప్రభుత్వంలో శ్రమ దోపిడీ ఇంకా ఎక్కువ అయిందని, ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ నిత్యం రాష్ట్రంలో ప్రతి చోట ఉద్యోగులు, శ్రామికులు వారి కనీస హాక్కులకై పోరాటం చేయాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వం ఇకనైనా వీరి సమస్యలను తీర్చకపోతే ఆశా కార్యకర్తలకు మద్దతుగా ప్రత్యక్ష పోరాటానికి కూడా సిద్ధమని హెచ్చరించారు. ఆశా కార్యకర్తల సమస్యలను పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,మాజీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున తమ మద్దతు ఉంటుందని, రేపు అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీ అని అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేది కాంగ్రెస్ పార్టీ అని అందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే బతుకులు బాగుపడతాయని అనుకున్న ప్రతీ ఒక్కరికి బాధలే మిగిలాయని, ప్రజలకు సేవలందిస్తున్న ఉద్యోగులు రోజుకొక్కరు చొప్పున సమస్యలు పరిష్కరించాలని అడుక్కోవాల్సిన పరిస్థితి తలెత్తిందని, ఇది దుర్మార్గమైన చర్యగా ఆయన పరిగణించారు. సీఎం కేసీఆర్ పట్టింపు లేని పాలనతోనే రాష్ట్రంలో ఇన్ని నిరసనలు కొనసాగుతున్నాయని, ప్రజలు కష్టాల పాలవుతున్నారని మండిపడ్డారు. నిరుద్యోగుల సమస్యలను పాతరేసి తన కుటుంబ సభ్యులకు పదవులు కల్పిస్తూ జేబులు నింపుకుంటున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలు కేసీఆర్ కల్లబొల్లి మాటలను దృష్టిలో పెట్టుకుని రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. కాగా ప్రభుత్వం తక్షణం ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## గణేష మోదక హవనం



జగిత్యాల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): పట్టణంలోని రెడ్ బుల్స్ గణేష్ మండపం వద్ద మంగళవారం గణేష మోదక హవనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణపతి ఉపనిషత్తులతో హవనమును కొనసాగించారు.రుద్రాంగి గోపాలకృష్ణ నేతృత్వంలో హవనము కొనసాగింది. పూర్ణాహుతి కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని హవనాన్ని తిలకించి నేత్రానంద భరితులయ్యారు. కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కొనసాగించారు. వైదిక క్రతువు రాగుల రాజుశర్మ నిర్వహించారు.

## అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రి ఎంప్లాయి మృతి



సికింద్రాబాద్ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): గాంధీ ఆసుపత్రి ఉద్యోగిని ప్రసన్న కుమారి (35) అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందినట్లు గాంధీ ఆసుపత్రికి చెందిన తోటి ఉద్యోగులు తెలిపారు. గత 3 నెలల నుంచి క్యాన్సర్ తో బాధపడుతున్న ఆమె ఉస్మానియా, ఎం.ఎన్.జే క్యాన్సర్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. అయితే మంగళవారం తెల్లవారుజామున ట్రీట్మెంట్ తీసుకుంటు ప్రసన్న చనిపోయినట్లు చెప్పారు. డెడ్ బాడిని ఆమె స్వస్థలం నెల్లూరు కు తరలించారు. ప్రసన్న మృతి పట్ల గాంధీ సూపరింటెండెంట్ ఎం.రాజారావు, ఏడీ ఫ్లోరెన్స్ మెర్లిన్, ఆర్ఎంవో లు డా.జయకృష్ణ,డా. యోగేందర్, టీఎన్జీవో ప్రెసిడెంట్ జీ. ప్రభాకర్, నాయకులు ప్రసన్న ఆనంద్, భావన, శ్రావన్ కుమార్, వైద్యులు, సిబ్బంది, నర్సులు తమ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా క్యాండిల్స్ వెలిగించి ఘనంగా నివాళులు అర్పించారు, ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## జర్నలిస్ట్ పై దాడి..

## సర్పంచ్ భర్తపై కేసు నమోదు

### కేసు తప్పించేందుకు రాజకీయ కుట్రలు...?

### కాల్ డేటా తీసి మిగతా వారిని కూడా చేర్చాలి

### జిల్లా ఎస్పీ కి, జిల్లా కలెక్టర్ కు చుక్క గంగారెడ్డి పిర్యాదు



జగిత్యాల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): బుగ్గారం / జగిత్యాల జిల్లా బుగ్గారం సీనియర్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త, ప్రజా ఉద్యమ కారుడు చుక్క గంగారెడ్డి పై జరిగిన హత్యాయత్నం ఘటనలో బుగ్గారం సర్పంచ్ భర్త మూల శ్రీనివాస్ గౌడ్ ను ఎ2 గా చేర్చుతూ ఎస్సై సందీప్ కేసు నమోదు చేశారు. కేసు నమోదు పత్రాలను పొందిన బాధితుడు చుక్క గంగారెడ్డి ఈ దాడి వెనుకాల మరో పది మంది హస్తం కూడా ఉందనే ఆరోపణలతో జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీ కి కూడా పిర్యాదు చేసినట్లు మంగళ వారం ఆయన విలేఖరులకు తెలిపారు ఏ1 గా చుక్క గంగారాజం, ఏ2 గా మూల శ్రీనివాస్ గౌడ్ లపై సెక్షన్ 294బి, 324, 506 ఆర్ / డబ్ల్యు 34 ఐపిసి ల ప్రకారం కేసు నమోదు చేశారని వివరించారు. దీనిని స్థానిక, మండల బిఆర్ఎస్ నాయకులు కుట్రతో, ఉద్దేశ్యపూర్వకంగా కుటుంబ తగదా అని సృష్టించి అస్సలు నేరస్తుడైన మూల శ్రీనివాస్ గౌడ్ ను కేసు నుండి తప్పించే ప్రయత్నాలు, రాజకీయ కుట్రలు పన్నుతున్నారని చుక్క గంగారెడ్డి ఆరోపించారు. రాజకీయ కుట్రలో భాగంగానే తనపై కూడా కౌంటర్ కేసు పెట్టించినట్లు బాధిత జర్నలిస్ట్ చుక్క గంగారెడ్డి వాపోయారు. కాగా గతంలో కూడా ఇదే మూల శ్రీనివాస్ గౌడ్ తన అనుచరులతో కలిసి 2022 మే 1న ఏకంగా పోలీస్ స్టేషన్ గేటు ముందు దాడి చేశారని అన్నారు. ఆ ఘటన కేసులో పలువురు నాయకుల పేరున కేసు నమోదు అయిందన్నారు. మండల వైస్ ఎంపిపి జోగినిపెల్లి సుచెందర్ రావు, మూల శ్రీనివాస్ గౌడ్, మూల శంకరయ్య లు రాజకీయ ప్రలోభాలతో, ఇతర మార్గాలలో పోలీస్ అధికారులను మచ్చిక చేసుకొని ఆ సమయంలోనే బదిలీపై వచ్చిన ఎస్సై తీగల అశోక్ తో వారి పేర్లను కేసు నుండి తొలగించు కున్నారని ఆయన ఆరోపించారు. అంతే కాకుండా ఎస్సై తీగల అశోక్ తో తనపై ఒత్తిడి తెస్తూ, తప్పుడు రౌడీ షీట్ కూడా పెట్టే ప్రయత్నాలు చేశారని అన్నారు. అసలైన నేరస్తులు వాల్లేనని, వారిని ఆ కేసు నుండి తొలగించ వద్దని ధర్మపురి న్యాయస్థానంలో ప్రొటెస్ట్ పిటిషన్ కూడా దాఖలు చేయడం జరిగిందని అన్నారు. నేటి కేసుతో పాటు పెండింగ్ లో ఉన్న మరికొన్ని పిర్యాదులపై వెంటనే సరైన విచారణ జరిపించాలన్నారు. నేటి దాడి విషయంలో కేసు నమోదైన ఇద్దరు వ్యక్తులతో పాటు, మరో పది మంది పాత్రధారులు, సూత్రధారులుగా ఉన్నారని, వారంతా మా కుటుంబంలో కలహాలు సృష్టించి, గొడవలకు, దాడులకు, హత్యా యత్నాలకు ప్రోత్సహించారు అని అన్నారు. వారందరి పై సరైన విచారణ జరిపించి, వారందరి సెల్ ఫోన్ ల కాల్ డేటా, కాల్ రికార్డింగ్ ల డేటా వెలికితీసి బాధ్యులైన అందరిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి శిక్షించాలని ఆయన జిల్లా కలెక్టర్ ను, జిల్లా ఎస్పీ నీ కోరారు.ఫోటో రైటప్ లు: 18. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ కి పిర్యాదులు చేసిన చుక్క గంగారెడ్డి 18ఏ. బుగ్గారం సర్పంచ్ భర్త మూల శ్రీనివాస్ గౌడ్..

## పింఛన్ కార్డుల పంపిణీ పేరుతో భారీ మోసానికి పాల్పడుతున్న ఎమ్మెల్యే

### సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు



కోరుట్ల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): పింఛను లబ్ధిదారులందరికీ పింఛను కార్డులు పంపిణీ చేస్తున్నట్టు కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు ఈరోజు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పింఛనుదారులందర్నీ మూడు నాలుగు గ్రామాలకు ఒక బ్యాచ్ చొప్పున సమావేశపరిచి పింఛను కార్డుల్లు ప్రచారం చేసుకుంటున్నాడని కానీ తనకు టిఆర్ఎస్ అధిష్టానం టికెట్ నిరాకరించి తన కుమారుని పోటీలో నిలిపిన కారణంగా కేవలం తన కొడుకు ఎన్నికల ప్రచారం కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ పింఛనుదారులందర్నీ ఒకచోట చేర్చి ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నాడని వారికి కార్డులు ఇచ్చే పేరుతో మోసం చేస్తున్నాడని వారి సమయాన్ని ఇతరత్రా ఆర్థికంగా వారికి తీవ్ర నష్టం చేస్తున్నాడని ఆరోపించారు నియోజకవర్గ ప్రజలకు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నిజస్వరూపం ఏనాడో తెలిసిపోయిందని రానున్న ఎన్నికల్లో కల్వకుంట్ల కుటుంబానికి ప్రజలు కర్రు కాల్చివాత పెడతారని తుక్కుతుక్కుగా ఓడిస్తారని కృష్ణారావు అన్నారు. ఇకనైనా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రజలను మోసం చేయడం మానుకోవాలని జువ్వాడి కృష్ణారావు హెచ్చరించారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని రానున్నది కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ప్రజా ప్రభుత్వమనిఈ బిఆర్ ఎస్ దోపిడీదారుల ప్రభుత్వం నశించుతుందని కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఇట్టి కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ కార్యదర్శి మ్యాకల నర్సయ్య జాగిలం భాస్కర్ చిలువేరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ములుకనూర్ లో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



భీమదేవరపల్లి సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద వీరవనిత చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భీమదేరుపల్లి ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ ప్రజల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రజలకు చాటిన చెప్పిన నిప్పు కనిక చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, మండల ఇన్చార్జి రవీందర్, ఎమ్మార్పీఎస్ నాయకులు నాగిల్ల చందర్, పార్నందుల సురేష్, కాదాసు ప్రవీణ్, మాడుగుల స్వామి, ఎలబోయిన రవీందర్, రజక సంఘం నాయకులు దేవరాజ్ శంకర్, వేల్పుల రవీందర్, నాగిల్ల చంద్రయ్య, మాడుగుల రామ్ కుమార్, బిఎస్పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ నవరాత్రి ఉత్సవాలను సందర్శించిన

### బిఆర్ఎస్ యువ నేత వొడితల ఇంద్రనీల్

ఎల్కతుర్తి సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): వినాయక నవరాత్రి మండపాల వద్ద హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ గారి తనయుడు యువనేత వొడితల ఇంద్రనీల్ ప్రత్యేక పూజలు. ఎల్కతుర్తి మండలం లోని వివిధ గ్రామాల గణపతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుల ఆహ్వానం మేరకు సూరారం ఎల్కతుర్తి చింతలపల్లి దామెర గ్రామాలలో పర్యటించి వినాయక ఉత్సవ మూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు యువనేత ఇంద్రనీల్ బాబు కు ఘనస్వాగతం పలికారు. నిర్వాహకులను, యువతను ఇంద్రనీల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ మేకల స్వప్న సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి స్థానిక సర్పంచులు.ఎంపీటీసీలు. కొమ్మిడి నిరంజన్ రెడ్డి, కుర్ర సాంబమూర్తి గౌడ్, కుడితాడి అనిత రాజు, రమ ప్రసాద్, వేముల





రజిని వెంకన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, నియోజకవర్గ బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యూత్ కన్వీనర్ మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్వి అధ్యక్షులు గోలి అఖిల్ పటేల్, సోషల్ మీడియా అధ్యక్షులు గుండేటి సతీష్, జాగృతి అధ్యక్షులు విక్రమ్ గౌడ్, యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, శివాజీ సంపత్ రావు, అల్లకొండ రాజు, జంగం రాజు, సతీష్, లొకిని, కమ్రుద్దీన్, మదర్, సూరయ్య, వెంకటేష్ యాదవ్, యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, ఈర కమలాకర్, వంచనగిరి స్వామి, శివ కుమార్, సురేష్ యాదవ్ శ్రీపతి శ్రవణ్ అరుణ్ పవన్ నవీన్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మొగిలిపేట లో సాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మల్లాపూర్ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): మల్లాపూర్ మండల్ మొగిలిపేట గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ వనతడుపుల నాగరాజు, రజక సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగరాజు, టిఆర్ఎస్ నాయకులు మోహన్ రెడ్డి, ఓసా రాజారెడ్డి, రజక సంఘ సభ్యులు బండపల్లి నరసయ్య, ధర్మరాజు, గణేష్, తుక్కయ్య, రజక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు కోరుట్ల గురుకుల విద్యార్థులు ఎంపిక



కోరుట్ల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): రంగారెడ్డి జిల్లా కడ్తల్ ఈనెల 22 నుంచి 24 వరకు జరిగిన నాలుగవ రాష్ట్ర స్థాయి యోగా పోటీలలో జగిత్యాల జిల్లా కోరుట్ల లోని గురుకుల విద్యార్థులు బంగారు పతకం సాధించడం జరిగింది.. 1. చైతన్య ఆర్టిస్ట్ సింగల్ గోల్డ్ మెడల్ ట్రెడిషనల్ బ్రాంచ్ మెడల్ 2. ఆర్టిస్ట్ ఫెయిర్ సుశాంత్ హన్షిత్ గోల్డ్ మెడల్ 3. ఆర్టిస్ట్ సింగల్ శ్రీ చరణ్ బ్రాంచ్ మెడల్ సాధించడం జరిగింది. టిఎస్డబల్యూఆర్ఎస్ ప్రిన్సిపాల్ బండి బాబు వైస్ ప్రిన్సిపాల్ ప్రేమలత ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. జగిత్యాల జిల్లా టివైఎస్ఎ సెక్రటరీ సృజన్ రాజశేఖర్ సమత అజయ్ విద్యార్థులను అభినందించారు. పిఈటిన లు అజయ్ ప్రణయ్ లు విద్యార్థులను ఇంకా మరెన్నో పథకాలు సాధించాలని అభినందించారు.

## చాకలి (చిట్యాల) ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

### చేసిన ఎమ్మెల్యే, జెడ్పి చైర్మన్, చైర్మన్, ఎంపిపి

ఎల్కతుర్తి సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):



ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జీలుగుల గ్రామంలో చాకలి ఐలమ్మ గారి విగ్రహాన్ని హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుదీర్ కుమార్. చైర్మన్ మేకల స్వప్న హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశం కోసం అనేక పోరాటాలు చేశారని ఆమె త్యాగం మరువలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మండల పార్టీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు బురుగుల రామారావు, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశల వినయ్ గౌడ్, మండల యూత్ కన్వీనర్ మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు గోలి అఖిల్, సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్, జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి, మైనారిటీ సెల్ అధ్యక్షులు మదర్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, కార్యదర్శి జడ్సన్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా సర్పంచులు, మహిళా ఎంపిటిసిలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, పిట్టల మహేందర్, గుండా ప్రతాప్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సాంబమూర్తి, కుడితాడి రాజు, దేవేందర్ రావు, వెంకన్న, భాస్కర్ రావు, జంగం రాజు, కమ్రుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ కుమార్, సూరయ్య, అల్లకొండ రాజు, వెంకటేష్ యాదవ్, శివాజీ మండల యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, ఈర కమలాకర్, అంబాల రాజ్ కుమార్, సాంబరాజు, వంచనగిరి స్వామి, నవీన్, గణేష్, సురేష్ యాదవ్, భాస్కర్, కార్తీక్, శ్రీపతి, శ్రవణ్, అరుణ్, పవన్, అనిల్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతుల తర్వాతే బదిలీలు నిర్వహించి ఐఆర్ తో కూడిన పీయార్సి ప్రకటించాలి



టి.పి.టి.యఫ్ డిమాండ్

జనగామ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): పదోన్నతుల తర్వాతే బదిలీలు నిర్వహించి ఐఆర్ తో కూడిన పీయార్సి ప్రకటించాలని టి.పి.టి.యఫ్. డిమాండ్ చేసింది. ఈమేరకు మంగళవారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జనగామ జిల్లా అధ్యక్షులు బందారం లక్ష్మయ్య ఆద్వర్యంలో లింగాలఘనపురం మండలంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వివిద పాఠశాలలను సందర్శించిన అనంతరం ఎర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మయ్య, ప్రదాన కార్యదర్శి నల్ల నాగుల రాజు మాట్లాడుతూ ప్రభుత్వం విద్య పట్ల నిర్లక్ష్యం,ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల పట్ల శ్రద్ధ లేదని ఆరోపించారు. ఇరువై వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉన్న ఐదు వేల ఖాళీలతో నోటిఫికేషన్ నిరుద్యోగులకు అన్యాయం చేయడమేనన్నారు. ఉపాధ్యాయులకు చెల్లించవలసి పీయార్సి బకాయిలను , పెండింగ్ బిల్లులను వెంటనే విడులచేయాలని డిమాండ్ చేశారు. ఐఆర్ తో కూడిన పీయార్సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఖమ్మంలో అక్టోబర్ 2023.జరిగే రాష్ట్ర రెండవ విద్యా మహా సభల కరపత్రాని ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు మహాసభల విజయవంతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. కే. జీ. బీ. వీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 24న ఎస్. పి. డి. కార్యాలయం ఎదుట జరిగే నిరసన ప్రదర్శన కు విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు యెనగందుల వజ్రయ్య, జిల్లా కార్యదర్శి ఉప్పల శ్రీహరి, మండల అధ్యక్షులు యం. గణేష్, కార్యదర్శి. శివకుమార్, ప్రవీణ్, సితారాం తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (27-09)_times of varha main (13-2).qxd 9/27/2023 9:07 AM Page 6



# మూడో రోజు గాంధీ లో నర్సుల సమ్మె

## నేడు హెల్త్ మినిస్టర్ వద్దకు నర్సులు



సికింద్రాబాద్ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కారించాలని గాంధీ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్ నర్సులు మూడో రోజు మంగళవారం మెయిన్ బిల్డింగ్ ఎదుట ధర్నా నిర్వహించి, డ్యూటీలను బహిష్కరించారు. తమ డిమాండ్లు నెరవేర్చాలని నినాదాలు చేశారు. గాంధీలో వివిద కాంట్రాక్ట్ సంస్థల ఆధ్వర్యంలో పనిచేస్తున్న 350 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నర్సుల జీతాలను ఉన్నట్టుండి రూ32 వేల నుంచి రూ 25 వేలకు ప్రభుత్వం తగ్గించిందని వారు వాపోయారు. అలాగే రెగ్యులర్ నర్సులను విడిచిపెట్టి, ఒక్క తమకే రెండు నెలలుగా కంటిన్యూగా నైట్ డ్యూటీలు వేస్తున్నారని, తమ ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయాలని కోరారు. కరోనా పాండమిక్ లో సేవలందించిన తమకు ఇస్తామన్న అలవెన్సులు ఇవ్వాలని కోరారు. తాము బుధవారం హెల్త్ మినిస్టర్ హరీష్ రావు ను కలిసి, తమ సమస్యలను తెలియచేస్తామని నర్సులు తెలిపారు.

# గవర్నర్ తీరు విచారకరం

## అనర్హులుగా ప్రకటించడం అన్యాయం

## బిజెపి అధ్యక్షులై గవర్నర్ కాలేదా?!

## జైకుర్రు ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాం భిక్షపతి



జగిత్యాల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): రాష్ట్ర ప్రభుత్వం ఇద్దరిని గవర్నర్ కోటాలో నామినేట్ చేస్తే గవర్నర్ తమిళ సై తిరస్కరించడం విచారకరమని జైకుర్రు ఎరుకల సంఘం జగిత్యాలజిల్లా అధ్యక్షులు శ్రీరాం భిక్షపతి అన్నారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్ర గవర్నర్ తీరు ఆక్షేపనియంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతి చర్యలో జోక్యం చేసుకొంటున్న గవర్నర్ సమస్యలను వివాదాస్పదంగా మారుస్తోందన్నారు. ఇటీవలే ఆర్టీసీ ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటిస్తే ఆ ఫైల్ పై సంతకం చేయకుండా ఉద్యోగులను ఆందోళనలకు గురి చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ కోటాలో కుర్ర సత్యనారాయణ, దాసోజి శ్రవణ్ కుమారులను ప్రతి పాదించి గవర్నర్ కు పంపిస్తే అనర్హులుగా ప్రకటించి తిరస్కరించిన తీరు బాధాకరమన్నారు. ఎరుకల జాతిని ఇప్పటికి ఏ ప్రభుత్వం గుర్తించలేదని సీఎం కేసీఆర్ గుర్తించి కుర్ర సత్యనారాయణ కు అవకాశం కల్పిస్తే గవర్నర్ నిర్ణయంతో ఎరుకల జాతికి తీవ్ర అన్యాయం జరిగిందని శ్రీరాం భిక్షపతి ఆవేదన వ్యక్తం చేశారు. సేవారంగంలో అనర్హులంటూ గవర్నర్ తిరస్కరించారని వాస్తవంగా బిజెపి అధ్యక్షురాలిగా పనిచేసిన తమిళ సై రాష్ట్రాల పై సేవచేసిన అనుభవం ఉండి గవర్నర్ గా బాధ్యతలను చేపట్టారా అని ప్రశ్నించారు. మీకోక నీతి మా అట్టడుగు వర్గ జాతికి ఒక నీతిని ప్రదర్శించడం బాధాకరమని శ్రీరాం భిక్షపతి అన్నారు. ఆయన వెంట లోకిని చంద్రమౌళి, దాసరి వెంకటేష్, సుల్తాన్ పోచయ్య, నరసింహులు, గోపి, శ్రీ రాం శేఖర్, దాసరి మధు తోపాటు పలువురు ఉన్నారు.

# సమానపనికి సమాన వేతనం చెల్లించాలి

## సిఐటియు జిల్లా కో కన్వీనర్ ముడుగం రాజలింగం



జగిత్యాల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం నిర్లక్ష్యాన్నీ వీడి యూనియన్లతో చర్చించి సమనపనికి సమాన వేతనం చెల్లించాలని సిఐటియు జిల్లా కో కన్వీనర్ ముడుగం రాజలింగం డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట 16వ రోజు సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు. అనంతరం బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజలింగం మాట్లాడుతూ.... తమ డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీల సమ్మె నేటికి 16 వ రోజుకు చేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూనియన్ నాయకులతో చర్చించాలని సమస్యను పరిష్కరించాలని రాజలింగం కోరారు. కనీస వేతనం 26 వేలు ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. అంగన్వాడీల సమ్మెకు బీఎస్పీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సరిత, స్వప్న, శారద, కళావతి, గంగజమున, జ్యోతి, సౌజన్య, మమత, రజిత, పద్మలతోపాటు టీచర్లు, ఆయాలు ఉన్నారు.

# దివ్యత్వానికి ప్రతిరూపం శ్రీకృష్ణ తత్వం

## సుప్రసిద్ధ పౌరాణికులు విశ్వనాథ శర్మ

## రామ కిష్టయ్య సంగన భట్ల



ధర్మపురి సెప్టెంబరు 26 (ప్రజామంటలు): దివ్యత్వానికి ప్రతిరూపం శ్రీకృష్ణ అవతార తత్వమని సంస్కృతాంధ్ర పండితులు, ప్రముఖ పౌరాణికులు కొరిడె విశ్వనాథ శర్మ ఉద్ఘాటించారు. క్షేత్రంలో అనురణీయ సాంప్రదాయాచరణలో భాగంగా, భాద్రపద మాస సందర్భంగా శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం సౌజన్యంతో, రామలింగేశ్వరాలయంలో నిర్వహిస్తున్న భాగవత సప్తాహ కార్యక్రమ క్రమంలో మంగళ వారం విశ్వనాథ శర్మ తమ ప్రవచనంలో, శ్రీకృష్ణ భగవానుడు ద్వాపర కలియుగ సంధికాలంలో శుక్ల సంవత్సరంలో శ్రావణ మాసంలో బహుళ పక్షంలో రోహిణీ నక్షత్రంతో కూడిన అష్టమినాడు రెండు యామముల రాత్రి సమయాన కారాగారంలో మేనమామ గండాన జన్మించాడని వివరించారు. తల్లులకు ప్రియమై, మాతృ హృదయాలలో మమతను పొంపొందించేవిగా, కృష్ణుని బాల్య చేష్టలు జ్ఞప్తికి తెస్తాయన్నారు. పాపపుణ్యాల వాసనేలేని బ్రహ్మ స్వరూపపు బాలలలో ద్యోతక మయ్యే దివ్యత్వాన్ని తేట పరిచేది కృష్ణావతార బాల్యమని, యోగీశ్వరుడు, రాజకీయ దురంధరుడు, పరమాత్ముడు, గీతా ప్రవక్తయైన కృష్ణుడు నిర్యాణం చెందిన దినమే కలి యుగ ప్రారంభ దినంగా పేర్కొంటున్నారని వివరించారు. సర్వాంతర్యామియైన లీలామానస విగ్రహుడైన శ్రీకృష్ణుడు చైతన్య రూపానికి ప్రతి రూపమని, తాను చైతన్య రూపంగా గోచరించి, సర్వ జనులకు భాగవత శ్రవణాదుల ద్వారా ఐహిక, పారమార్థిక సుఖాలను ఉద్ఘాటించారు. శ్రీకృష్ణుని స్మరణ మాత్రం చేతనే ముక్తి లభించగలదన్నారు. భాగంవత పురాణం మహాజ్ఞానియైన వేదవ్యాసుని ద్వారా విరచించబడి, మహా వైరాగ్య శాలియైన శ్రీశుక యోగీంద్రుని ముఖారవిందం నుండి స్రవించి, మహా భక్తుడైన పరీక్షిన్మహరాజు హృదయమును స్పృశించినదని వివరించారు. కృష్ణావతారాన్ని, తదంతర్భాగ విషయాలను, కృష్ణావతార మహిమను కంసవధ, రుక్మిణీ కళ్యాణం లను సవివరంగా, తాత్విక నేపథ్యాన్ని సోదాహరణంగా, మృదుమధురంగా పండిత పామరులకు అర్థమయ్యే రీతిలో వ్యాఖ్యానం గావించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు నాయకులు గంగసాని సత్యపాల్ రెడ్డి 5వ వర్ధంతి




జనగామ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో కమ్యూనిస్టు నాయకులు గంగసాని సత్యపాల్ రెడ్డి 5వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సత్యపాల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి మాట్లాడుతూ సత్య పాల్ రెడ్డి ఉన్నత మైన భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగి విద్యాభ్యాసం నుండే ఆనాటి పరిస్థితిని చూసి విద్యార్థి దశలోనే ఎఐఎస్ఎఫ్ నుండి సీపీఐ అధ్వర్యంలో పేద ప్రజల మధ్య వున్న వ్యతాసాలను చలించి కమ్యునిస్టు పార్టీలో ఎన్నో పదవులు చేపట్టి ప్రజపోరాటాలు నిర్వహించారని అన్నారు. జిల్లా స్థాయి నుండి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా జనసేవాదళ్ రాష్ట్ర ఇస్టన్స్టెక్టర్గా ఉమ్మడి అంధ్రప్రదేశ్ లో ప్రతి జిల్లాలో యువకులకు కర్రసాము ఎన్నోరకాల విన్యాసాలు నేర్పించారని గుర్తు చేశారు. వారి కుటుంబం అంతా కూడా పార్టీ శ్రేణులుగా వుండే వారని సత్యపాల్ రెడ్డి తన తుది శ్వాస విడిచే వరకూ తాను నమ్ముకున్న ఎర్రజెండా నీడ కిందనే తన జీవితం అంకితం చేశారన్నారు. ఏ ఆశయంతో పార్టీ జెండాను అందించాడో వారి ఆశయ సాధనలో ప్రతి కార్యకర్త నడుస్తామని ప్రతినబూనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యులు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న, ఆకుల శ్రీనివాస్ కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్ధన్, జనగామ పట్టణ కార్యదర్శి సాప్పురి సోమయ్య, ఎఐవైఎఫ్ నాయకులు గుర్రం మధు, పరశు రాములు, నాగరాజు, బ్రహ్మం, అశోక్, సత్తమ్మ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటాలను తిరిగి ప్రారంభించాలి



జనగామ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): జనగామ జిల్లా కేంద్రంలో జాతీయ మానవ హక్కుల కమిటీ జనగామ జిల్లా అధ్యక్షులు మినాలపురం జలంధర్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ప్రచార కార్యదర్శి వ్యాసారపు కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి వల్ల భూములను వదిలి ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బతుకు జీవుడా అంటూ వెళ్లిపోయిన రజాకార్లు, వెలమ దొరలు, పట్టేల్ ల వారసులు గ్రామాలలోకి వచ్చి ధరణిలో మా పేర్లు ఉన్నవి ఇవి మా భూములు మీరు భూములను వదలాలని బెదిరిస్తున్నారని, లేకపోతే ఎకరానికి 10 నుండి 20 లక్షలు ఇవ్వాలని అంటున్నారని, డబ్బులు ఇచ్చుకోలేని రైతులు ఈరోజు సగం భూమి వాళ్లకు ఇస్తున్నారని అన్నారు. ప్రజలు చాకలి ఐలమ్మ లాగా దున్నేవాడిదే భూమి అని అనాలి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూముల కోసం, అసైన్డ్ భూములను కాపాడుకోవడంకోసం మరొకసారి పోరాటాలు చేసే సమయం ఆసన్నమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షుడు ముక్కు వెంకటయ్య, యాసారాపు వెంకటేష్, జేరిపోతుల శ్యాం, చెందేటి నరసయ్య ఉమేష్ పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదల కోరుతూ వినాయక మండపం వద్ద పూజలు



జనగామ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పై అపనిందలు, అభియోగాలు తప్పుడు కేసులు తొలిగిపోవాలని,కడిగిన ముత్యంలో బయటికి రావాలని జనగామ వాసవి కాలనీలో వినాయక మండపం వద్ద తెలుగుదేశం పార్టీ జనగామ నియోజకవర్గ ఇన్చార్జ్ రామిని హరీష్ ఆదేశానుసారం సురుగు సతీష్ గౌడ్ తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో గోత్రనామాలతో కుటుంబ క్షేమం కొరకై పూజాది అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురుగు సతీష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఆదాయం 75% వస్తుందంటే చంద్రబాబు ముందుచూపుతో నిర్మించిన సైబరాబాద్ మహానగరమన్నారు. బీసీలకు పెద్దపీట వేసి ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు తగిన గుర్తింపు కల్పించిన పార్టీ, నీతికి నిజాయితీకి నిదర్శనమైన చంద్రబాబు నాయుడుపై రాజకీయ కక్షలతో తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయించిన ఎపి సిఎం జగన్ తప్ప ఒప్పుకొని కేసులు ఎత్తివేసి భేషరత్తుగా విడుదల చేయాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి సమ్మయ్య, కనకరాజు సురేష్, శీను యాదవ్, వాసవి కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# ఆండాళ్ నగర్ లో గణపతి నవరాత్రులు



మౌలాలి సెప్టెంబరు 26 (ప్రజామంటలు): ఆండాళ్ నగర్ సాయి గార్డెన్ కాలని లో గణపతిని ప్రతిష్టించి, ప్రతిరోజు ఉదయం, రాత్రి స్వామి వారికి పూజ, పురాణ ప్రసంగాలు, భజన కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరుపుతున్నారు. నిర్వాహణ కమిటి లోని స్తంభంకాడి ప్రకాశ్, శ్రీనివాస్ రెడ్డి, రంజిత్, శ్రీనివాసరావు లను శాలువలతో కాలని వాసులంద రు... సన్మానించారు. శోభయాత్రలో అందరు తమ ఇంటి ముందు మంగళహారతులతో స్వాగతం పలుకుతూ, స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి తరించారు. శోభయాత్రలో బ్యాండుమేళాలతో, మహిళలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ, అందరు ఏకరూప దుస్తుల తో ఆడారు, పాడారు. కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రావు, రంజిత్, గంగాధర్, నటరాజ్, పురుషోత్తం, నాగరాజు, శ్యాం శివాని, మంజుల, తిరుమల, పుష్ప, రాధిక, రమణి, కామేశ్వరి, స్వతంత్ర, విద్యాధరి, గౌతమి, అశిత పాల్గొన్నారు... ప్రతి రోజు స్వామి వారి నిర్వహణ, వ్యాఖ్యాతగా స్తంభంకాడి ప్రకాశ్ కార్యక్రమాలు నిర్వహించారు.

# బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి



జనగామ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ రద్దు చేయాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జి జేరిపోతుల కుమార్, జిల్లా ఇన్చార్జి నీర్మాల రత్నం మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో టిఎస్ పిఎస్ సి రద్దు చేయాలన్నారు. కొత్త కమిషన్ వేసి గ్రూప్ 1 పరీక్ష నిర్వహించాలని, డి ఎస్ సి పోస్టులు పెంచాలన్నారు. 280 ఒఎంఆర్ సీట్లపై సిబిఐ విచారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బసవగల్ల సిద్ధయ్య,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ మడిపడిగా చంద్రశేఖర్, స్టేషన్ ఘన్పూర్ ఇన్చార్జిలు తాళ్లపల్లి వెంకటస్వామి, ఆకారపు దేవయ్య, ఇరుగు మహేందర్, జనగామ అధ్యక్షులు నాగులపల్లి అశోక్, సింగారం రవీందర్, జనగామ మండలం ఇంచార్జ్ జేరిపోతల మల్లేశం, గువ్వల బిక్షపతి, చెడిపల్లి కుమార్, గుండె ఉదయ్ బైరపాక రమాదేవి, మిద్దపాక పార్వతి, ఇనుముల శిల్ప, పిల్లిట్ల నీలాద్రి, నీరటి దీపక్, తుర్కపల్లి కుమార్, శాగ వరుణ్, దండుగుల సారయ్య, పిడుగు ఉపేందర్, చీటా కోడూరు నరసయ్య, చిలుమల అర్జున్, పిడుగు నవీన్, బొట్ల నరసింహ, బొట్ల శివ పాల్గొన్నారు. అనంతరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

# బయ్యన్నగుట్ట మహిషాసురమర్దిని

## ప్రత్యేక ప్రతిమ లక్షణాలతో మహిషాసురమర్దిని

## మహ్మదాపూరులో కొత్త దేవతాశిల్పం

## గుప్త నిధుల కోసం త్రవ్వుతుండగా లభ్యం



హుస్నాబాద్ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ – ఉమ్మాపూర్ గ్రామాలను ఆనుకుని ఉన్న బయ్యన్న గుట్ట ఉంది. ఈ గుట్ట పైకి కొంతమంది వ్యక్తులు గుప్త నిధుల కోసం త్రవ్వుతుండగా ఈ విగ్రహం దొరికింది. దీంతో విగ్రహాన్ని గ్రామానికి తెచ్చిపెట్టారు. ఎన్నోఏళ్లుగా ఈ విగ్రహం మహ్మదాపూర్ గ్రామపంచాయతీలోనే ఉంది. ఈ శిల్పం చతుర్భుజి అమ్మదేవత. ఈ విగ్రహాన్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు శ్రీరామోజు హరగోపాల్, గుడికందుల కిశోర్ గుర్తించి, కాలనిర్ణయం చేసారు. ఈ దేవత తలపై కరండ మకుటం, మెడలో గ్రైవేయకం, చేతులకు కంకణాలు, కాళ్ళకు కడియాలు, చీరె ధరించి వుంది. నడుం నుంచి పై భాగం నగ్నంగానే ఉంది. పరహస్తాలలో ఖడ్గం, శంఖు, నిజహస్తాలలో త్రిశూలం, డాలు, దేవత ఎడమకాలి కింద మహిషాసురుడున్నాడు. ప్రతిమ లక్షణాలను బట్టి ఈ దేవత మహిషాసురమర్ధిని. కాకతీయానంతర (14,15వ శతాబ్దాలు) శైలీ శిల్పం.

# జగిత్యాల జిల్లాలో పర్యటించిన ఓటరు జాబితా పరిశీలకులు



జగిత్యాల సెప్టెంబరు 26 (ప్రజామంటలు): రెండవ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని పారదర్శకంగా ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు నిర్వహించాలని ఓటరు జాబితా పరిశీలకులు, మునిసిపల్ పరిపాలన, పట్టణ అభివృధి కార్యదర్శి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. రెండవ ప్రత్యేక ఓటరు నమోదు 2023 లో భాగంగా మంగళవారం రోజున జగిత్యాల జిల్లాలో ఆయన పర్యటించారు. తొలుత సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర లు పరిశీలకులకు స్వాగతం పలికారు. జిల్లాలో ఓటరు నమోదు కార్యక్రమాలు, తదితర అంశాలపై చర్చించారు. అనంతరం పట్టణంలోని 163 వ పోలింగ్ కేంద్రం, బుగ్గారం మండలంలోని చిన్నపూర్ గ్రామంలోని 57 వ పోలింగ్ కేంద్రాలను పరిశీలకులు పరిశీలించి, ఓటరు నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపు లకు సంబంధించిన రికార్డుల పరిశీలించి, వివరాలను సంభందిత బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరిశీలకుల వెంట ఆర్డీఓ నరసింహ మూర్తి, తహాశీల్దార్లు నరేష్, మాజిద్, తదితరులు పాల్గొన్నారు.

# ఐడీహెచ్ కాలనీ గణేశుడిని దర్శించుకున్న తలసాని



సికింద్రాబాద్ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు): బన్సీలాల్ పేట డివిజన్ ఐడీహెచ్ కాలనీ లో శ్రీ మహాశక్తి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపంలో నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్ బీ.ఆర్.ఎస్ పార్లమెంటరీ ఇంచార్జ్ తలసాని సాయికిరణ్ యాదవ్ మంగళవారం గణేషుడి మండపాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గత కొంత కాలంగా ప్రతి ఏడాది నిర్విరామంగా వినాయక నవరాత్రోత్సవాలను నిర్వహిస్తున్న శ్రీ మహాశక్తి యూత్ అసోసియేషన్ నిర్వాహకులను తలసాని సాయికిరణ్ యాదవ్ అభినందించారు.

## వాహనాల తనిఖీ, నెంబర్లు ప్లేట్ లేని బండ్లపై చట్టపరమైన చర్యలు



**తరిగొప్పుల సెప్టెంబరు 26 (ప్రజామంటలు) :** వరంగల్ పోలీస్ కమిషనరేటు ఆదేశాల మేరకు నర్మెట్ట సిఐ నాగబాబు, నర్మెట్ట ఎస్సై అనిల్ కుమార్ మరియు ఎస్ఐ డి నరేష్ రెండు మండలాల పోలీసుల సిబ్బందితో నర్మెట్ట తరిగొప్పుల మధ్య మరియపురం క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేస్తూ నెంబర్లు ప్లేట్ లేని బండ్లను గుర్తించి వాటిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటూ వాహనాల తనిఖీ చేపట్టినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... నెంబర్ ప్లేట్లు లేకుండా తిరగడం నేరమని మరియు వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని తెలిపారు.

# తెలంగాణ సంక్షేమ పథకాల వైపే పక్క రాష్ట్రాల చూపు

**ఆసరా పింఛను గుర్తింపు కార్డుల అందజేత**

**గతంలో ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలంటే భయపడేవారు**

**నాపై చూపిన ప్రేమ సంజయ్ పై చూపి ఆశీర్వదించండి**

**కరోన సమయంలో పెన్షన్లను ఆపలేదు**

**కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు**



**కోరుట్ల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** సీఎం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల అభ్యున్నతికై కృషి చేస్తుందని కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ అన్నారు. మంగళవారం కావేరి ఫంక్షన్ హాల్ లో మాదాపూర్, కల్లూర్, నాగులపేట, సంగెమ్, సర్పరాజ్ పూర్, మోహన్ రావుపేట లో మోహన్ రావుపేట, చిన్నమేట్ పల్లి, గుమ్లాపూర్, వెంకటాపూర్ గ్రామాలకు చెందిన ఆసరా పెన్షన్ దారులకు గుర్తింపు కార్డుల ను ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు పంపిణీ చేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులతో పాటు సంఘాల అభివృద్ధికి నిధులు మంజూరీ చేశామన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం గడపగడపకు సంక్షేమ పథకాలను అందిస్తుందని. ప్రజల శ్రేయస్సు అభివృద్ధి సీఎం కేసీఆర్ లక్ష్యం అని అన్నారు. రైతులకు 24గంటల ఉచిత విద్యుత్ ఇచ్చే రాష్ట్రం తెలంగాణ ఒక్కటే, 65ఏళ్లలో వయస్సు గల రైతు చనిపోతే రూ. 5లక్షలు బీమా అందిస్తున్న రాష్ట్ర తెలంగాణ అని తెలిపారు. 2018వరకు పీఎఫ్ ఉన్న వాలందరికి జనవరి నుండి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని. గతంలో ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లాలంటే ప్రజలు భయపడే వాళ్ళని, కోట్లు ఖర్చు చేసి ప్రభుత్వ ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అమలు ప్రసన్న పథకాల వైపు పక్క రాష్ట్రాలు చూస్తున్నాయని అన్నారు. పేదోడు.. పెద్దోడు అయిన రోజునే బంగారు తెలంగాణ, అడగకుండానే ప్రజలుకు సంక్షేమ పథకాలు దఫల వారిగా బీసీ బంధు పథకంతో సంతోషంగా బతికే రోజులు ముందున్నాయి. నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కృతజ్ఞతలు.

# నిమజ్జనోత్సవ ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ తదితరులు

**జగిత్యాల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** వినాయక నిమజ్జనోత్సవానికి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. మంగళవారం వినాయక నిమజ్జనం కోసం మెట్పల్లి పట్టణ శివారు ప్రాంతంలోని వట్టి వాగు, కోరుట్ల లోని పెద్ద వాగు వద్ద ఏర్పాట్లను ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. భద్రతా చర్యలు ఏర్పాట్లు సమీక్షించారు.గణేష్ నిమజ్జనం ను పురస్కరించుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవాలని శోభయాత్ర మార్గాల్లో,నిమజ్జనం జరిగే ప్రాంతంలో సి సి కెమెరా లను , లైటింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గణేష్ మండప నిర్వాహకులు నిమజ్జనం చేయుటకు వచ్చే ప్రజలు పోలీస్ వారి సూచనలు పాటించి ఎలాంటి అంతరం లేకుండా గణేష్ నిమజ్జనం చేసుకోవలసిందిగ కోరారు. ఎస్పీ వెంట కోరుట్ల ఆర్ డి ఓ వినయ్, డీఎస్పీ రవీంద్ర రెడ్డి ,సి.ఐ లక్ష్మి నారాయణ, మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ సుజాత, విఐసి చైర్మన్ చంద్ర శేకర్, కమిషనర్ జగదీశ్వర్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రాజేష్, ఎస్. ఐ లు కిరణ్, చిరంజీవి, ఉమాసాగర్, శ్యామ్ రాజ్, నవీన పాల్గొన్నారు.







**వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా జగిత్యాల పట్టణంలోని పలు వార్డులలో వినాయకులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట ఉన్న పట్టణ నాయకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు** ప్రజామంటలు

## చాకలి ఐలమ్మకు నివాళులర్పించిన బీసీ నాయకులు

**కరీంనగర్ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కు బీసీ సంఘం ఆధ్వర్యంలో పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, బీసీ విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారీ, యువజన సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, రాష్ట్ర కార్యదర్శి జివెస్ ఆనంద్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగిపల్లి అరుణ, గాజే ప్రద్యోత్, బోయిని ప్రశాంత్, బియ్యని తిరుపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.





**జగిత్యాల పట్టణ బిఆర్ఎస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ అనుమల్ల సూర్య ప్రకాష్ గుండెపోటు కు గురై హైదరాబాద్ లో చికిత్స పొందుతూ నిన్న మరణించగా వారి కుటుంబ సభ్యులను ఈరోజు పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్** ప్రజామంటలు

## వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతి ఉత్సవాలు



**తరిగొప్పుల సెప్టెంబరు 26 (ప్రజామంటలు):** మండలం లోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మండల రజక సంఘం అధ్యక్షుడు పాండ్యాల రాజు ఆధ్వర్యంలో తరిగొప్పుల గ్రామ శాఖ రజక సంఘం అధ్యక్షుడు మామిడాల రాజశేఖర్ వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ దూదిమెట్ల నరేష్ యాదవ్, గ్రామ సర్పంచ్ దామెర ప్రభుదాస్, ఎంపీపీ హరిత సుదర్శన్ గౌడ్, ఎంపిటిసి ఆర్జుల మధుసూదన్ రెడ్డి, ఉపసర్పంచ్ అంకం శ్రీనివాస్, చిలువేరు లింగం, గ్రామ రజక సంఘం నాయకులు మామిడాల కొమురెల్లి, మామిడాల వెంకటయ్య, పాండ్యాల వెంకటనారాయణ, పాండ్యాల శీను, మామిడాల శీనివాసు, మామిడాల గట్టయ్య, పాండ్యాల రాములు, మామిడాల వెంకటేష్, మామిడాల నాగరాజు, మామిడాల వెంకటయ్య, ఉల్లింగల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతి



**జనగామ సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** దొరల గుండెల్లో సింహ స్వప్నం వీరనారి చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా జనగామ ఆర్టీసీ చౌరస్తా అంబేద్కర్ కూడలిలో ఎమ్మెస్ పి, ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఉపేంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైసా రాజశేఖర్ మాదిగ, కరెన్సీ నోట్ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురాములు, ఎం ఎస్ పి జనగామ మండల ఇన్చార్జి గద్దల కిషోర్ మాదిగ, ఎంఎస్పీ జనగామ జిల్లా సీనియర్ నాయకులు నిర్మల భాస్కర్ మాదిగ, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు గుర్రం సంసోన్ మాదిగ, ఎం ఎస్ పి కొడకండ్ల మండల ఇన్చార్జి జేరిపోతుల సుధాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కార్యదర్శి అంతగళ్ళ మధు మాదిగ, ఎమ్మెస్ పి దేవరుప్పుల మండల ఇన్చార్జి సంజన రవీందర్ మాదిగ, ఎంఎస్పి లింగాల్ ఘన్ పూర్ మండల్ ఇన్చార్జి సురేష్ మాదిగ, వీహెచ్పీఎస్ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బిర్రు నగేష్ మాదిగ, విహెచ్పిఎస్ లింగాల ఘన్‌పూర్ నాయకులు గద్దం సోమరాజు మాదిగ, బెజగం చంద్రయ్య మాదిగ, వెంకటయ్య పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లలో అవకతవకలపై విచారణ చేయండి

**చెరువులో ఎక్కడ కూడా గుఱ్ఱపు డెక్క లేదు**

**కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ**



**జగిత్యాల సెప్టెంబర్ 26 (ప్రజామంటలు):** మున్సిపాలిటీలో "48" వార్డులను 4 జోన్లుగా విభజించి ఒక్కొక్క జోన్ కు 5 లక్షల రూపాయలతో మొరం, చిప్స్, డస్ట్ ప్రతి ఒక్క వార్డుకు సంబందించి గుంతలు పూడ్చుటకు టెండర్ పెట్టినారు. తిరిగి మళ్ళీ గణేష్ నిమజ్జనం కొరకు ప్రధాన రహదారులలో గుంతలు పూడ్చుటకు తిరిగి 5 లక్షల రూపాయల టెండర్ పిలవటం జరిగిందని, ఈ 25 లక్షల మొరం ఏవిధంగా అవసరం ఎక్కడ అనేది గుర్తించకుండా గుడ్డిగా అధికారులు అంచనా వేయడం, టెండర్లు పిలవడం జరుగుతుందని దీనిలోని అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ జిల్లా కలెక్టర్ ను కోరారు. పట్టణంలో దాదాపు అన్ని వార్డులలో సిసి రోడ్లు ఉన్నాయి. ఇన్ని లక్షల మొరం అవసరం ఉండదు. కావున దీనిపైన విచారణ జరిపి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా రికార్డు చేయవలసిందిగా చూడాలని కౌన్సిలర్ జయశ్రీ కోరారు. ఆగస్ట్ మాసం ఎజెండాలో అంశం నెం. "10"లో 7వ పాయింటు క్రింద వినాయక నిమజ్జనం ఏర్పాట్లలో విధులు నిర్వహించు సిబ్బందికి భోజన వసతి ఏర్పాటు చేయుటకు రూ. 1.50 రూ,( 1 ఒక లక్ష 50 వేల రూ,, ) లకు కౌన్సిల్ ఆమోదం మరియు కార్యాచరణ నివేదిక లో కూడ ఆమోదం తెల్పినట్లు గా కౌన్సిల్ సభ్యులకు ఇచ్చి తిరిగి ఈ అంశాన్ని మరల సెప్టెంబర్ మాసపు ఎజెండాలో అంశం నెం.'8' లో సానిటేషన్ విభాగం ద్వారా ఖర్చు చేస్తామని రూ.67 వేలు మంజూరి కొరకు ఆమోదం కొరకు పెట్టారు. ఈ అంశం రెండు సార్లు పొందుపర్చి కౌన్సిల్ ను తప్పుదోవ పట్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని. దీనికి ఒక్క డిపార్టుమెంటు వారికీ పనులు చేసిన వారికే బిల్లు చెల్లింపు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇంకా, వినాయక విగ్రహల నిమజ్జనం సందర్భంగా చింతకుంట చెరువులోని గుఱ్ఱపు డెక్కను, పిచ్చి మొక్కలు, తొలగించుట, గజ ఈతగాళ్ళను మరియు నాటు తెప్పలకు గాను 5.00 లక్షల రూపాయలు ఆమోదం తీసుకున్నారు కాని, ఇంజనీరింగ్ అధికారులు చెరువును పరిశీలించకుండా ఫీల్డ్ మీదకు వెళ్ళకుండా ఎస్టిమేట్ చేయడం జరిగింది. ఎందుకంటే మేము టెండర్ కంటే ముందు. చెరువును పరిశీలించగా చెరువులో కొంచెం తుంగ మాత్రమే ఉంది. ఈ తుంగను కూడ మున్సిపల్ సానిటేషన్ లో పనిచేసే కార్మికులు తొలగించినారు. కావున ఇందులో గుఱ్ఱపు డెక్కకు సంబంధించిన అంశానికి పెట్టిన మొత్తం రద్దు పరిచి మిగిలిన వాటికి చెల్లింపు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ ఎక్కడ కూడా గుఱ్ఱపు డెక్క లేదు మరియు మున్సిపల్ సిబ్బంది తీసిన తుంగ మొత్తం ఒక్క ట్రాక్టర్ అవుతుంది. ఈ విషయం అక్కడ బట్టలు ఉతికే వారిని అడిగినా చెప్పుతారని జయశ్రీ వివరించారు.



జనగామ పట్టణం వివర్స్ కాలనీలో వినాయక నవరాత్రుల సందర్భంగా మహా అన్నదానం కోసం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే, కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని కాలనీ వాసులు కలువగా క్వింటాల్ బియ్యాన్ని అందించారు. పాల్గొన్న ఉడుత రవియాదవ్, మోటే శ్రీనివాస్, పిట్టల సతీష్, బండారు శ్రీనివాస్, బిర్రు సత్యనారాయణ, ఎనగందుల వెంకటేష్, రచ్చ సత్యనారాయణ, కాముని సమ్మయ్య, బత్తిని వెంకటేష్, న్యాలపల్లి విజయ్ ప్రకాష్, రచ్చ నరేష్.



చిల్వూర్ మండలం కేంద్రంలోని బిజెపి మండల అధ్యక్షుడు పెండ్యాల దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభాస్ యోజన వర్కుషాపు కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు పిట్టల రమేష్, మండల ఇన్చార్జ్ కర్ర శ్రీనివాసరెడ్డి, మండల సెక్రెటరీ గాలి రాజు, బూత్ అధ్యక్షుడు తోట శ్రీనివాస్, ఎలిషాల శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రజామంటలు



**జనగామ పట్టణం 27 వార్డులో పాత బీటు బజారులో గణేష్ నవరాత్రులు సందర్భంగా అన్నదానం. వార్డు మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త ప్రారంభించగా దాదాపు 800 మందికి పాల్గొన్నారు. కార్యక్రమంలో గణేష్ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఐత శ్రీకాంత్, సోమ హనుమంతరావు, బుస్సా పండు, గోవిందులోయ, తడకమల్ల నరసింహ రావు, నందు బజాజ్, ఎర్రం ప్రసాద్, రామిని శివుడు, పెద్ది సత్తు.** ప్రజామంటలు

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com